వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 102 విశాఖపట్నం, 28 జనవరి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

జీవితంలో షార్ట్‌కట్స్ వెతుక్కోవద్దు: మోడీ

న్యూఢిల్లీ: ప్రపంచం యావరేజ్ అని పిలిచిన మన దేశం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వెలిగిపోతోంది! కాబట్టి, మీ సామర్థ్యాన్ని ఎప్పుడూ తక్కువ అంచనా వేయకండి అని ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులనుద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఢిల్లీలోని తాల్కటోరా ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఇంట్లో అమ్మను చూస్తే సమయపాలన తెలుస్తుందన్న మోడీ ఈ సందర్భంగా విద్యార్థులకు కీలక సూచనలు చేశారు ప్రధాని మోడీ. సమయ పాలన గురించి వివరించారు. రోజూ ఇంట్లో అమ్మను చూస్తే.. సమయ పాలన ఎలా నిర్వహించాలో మనకు తెలుస్తుందన్నారు. సమాజం నుంచి వచ్చే ఒత్తిడిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు పిల్లలపై భారీ అంచనాలు పెట్టుకుంటే.. అది పెద్ద సమస్య అవుతుందన్నారు.

తాము రాజకీయాల్లో ఉన్నామని.. విజయం కోసం తమపై కూడా భారీస్థాయిలో ఒత్తిడిలో ఉంటుందన్నారు. ఒక క్రికెటర్ మైదానంలోకి వెళ్లిన తర్వాత గ్యాలరీలో ఉన్న ప్రేక్షకులపై కాకుండా బంతిపైనే దృష్టిపెడతాడని వివరించారు.

జీవితంలో షార్ట్ కట్స్ వెతుక్కోవద్దని విద్యార్థులకు ప్రధాని మోడీ సూచించారు. కొందరు విద్యార్థులు తమ సృజనను పరీక్షలో చీటింగ్ చేయడం కోసం వాడుతుంటారని అదే సమయాన్ని సృజనను మంచి మార్గంలో పెట్టే దిశగా వాడితే.. వారు తప్పక గొప్ప విజయాలు సాధిస్తారని అన్నారు. మనం జీవితంలో ఎప్పుడూ షార్ట్‌కట్స్ వెతక్కోకూడదని చెప్పారు. విద్యార్థులు పరీక్ష సమయంలో ఎంతో శ్రమిస్తారని.. వారి శ్రమ ఎప్పటికీ వృథా కాదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

అవరేజ్ విద్యార్థులే అద్భుతాలు సృష్టిస్తారన్న మోడీ సమయాలు మారతాయి.. ప్రతి ఒక్కరికి కొన్ని అసాధారణ నైపుణ్యాలు ఉంటాయి విషయమేమిటంటే.. మీరు వాటిని గుర్తించాలి అని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని మోడీ చెప్పారు. తమ ప్రతిభకు పదును పెడితే సాధారణ విద్యార్థులే ఎప్పుడూ అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు.

స్మార్ట్ వర్క్ లేక హార్డ్ వర్క్ ఏది ముఖ్యమైంది సర్ అంటూ ప్రధానిని ఓ విద్యార్థి ప్రశ్నించగా.. కొంతమంది చాలా అరుదుగా తెలివితో పనిచేస్తారు. మరికొందరు తెలివిగా కష్టపడతారు అని ప్రధాని మోడీ ఛమత్కరించారు. ప్రతి ఒక్కరూ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, దానికి తగ్గట్టే పనిచేసి, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ప్రధాని మోడీ సూచించారు.

(మిగతా 2లో)

నేడు జగన్ విశాఖపట్నం పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్ శనివారం విశాఖ పర్యటనకు వెళ్లనున్నారు. విశాఖ నుంచి పాలన ప్రారంభానికి ముహూర్తం ఖరారు చేశ సీఎం జగన్ వైజాగ్ పర్యటన ఆసక్తి కరంగా మారుతోంది. ముఖ్యమంత్రి జగన్ విశాఖ లో పలు కార్యక్రమాల్లో హాజరు కానున్నారు. శారదా పీఠంలో జరిగే వార్షికోత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఆ తరువాత విశాఖ - అనకాపల్లి ఎంపీల నివాసాల్లో జరిగే వివాహ వేడకల్లో హాజరు కానున్నారు. ఇప్పుడు విశాఖ కేంద్రంగా పాలన పైన మంత్రులు వరుస ప్రకటనలు చేస్తున్నారు. ఇదే సమయంలో సీఎం జగన్ విశాఖ పర్యటన వస్తున్న వేళ..ఏమైనా సంకేతాలు ఇస్తారా అనే ఆసక్తి కనిపిస్తోంది.

ముఖ్యమంత్రి జగన్ శనివారం ఉదయం 9.15 గంటలకు తాడేపల్లి నుంచి విశాఖ బయల్దేరుతారు. విశాఖ ఏయిర్ పోర్టు నుంచి నేరుగా చినముషిడివాడలో ఉన్న శారదాపీఠానికి చేరుకుంటారు. అక్కడ జరుగుతున్న పీఠం వార్షికోత్సవంలో పాల్గొంటారు. శారదా పీఠంలో ప్రతీ ఏటా జరిగే వార్షికోత్సవంలో సీఎం పాల్గొంటున్నారు. ఈ సారి కూడా పీఠంలో జరిగే రాజ శ్యామల యాగంకు హాజరవుతారు. ఆ తరువాత అక్కయ్యపాలెం సాగరమాల కన్వెన్షన్ హాల్‌కు ముఖ్యమంత్రి

(మిగతా 2లో)

విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాలు ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో ఆధ్యాత్మిక శోభ ఉట్టి పడుతోంది. వైదిక కార్యక్రమాలతో పీఠ ప్రాంగణం కళకళలాడుతోంది. ఐదు రోజులపాటు సాగే ఉత్సవాలకు శుక్రవారం మహా గణపతి పూజతో అంకురార్పణ చేసారు. పీఠం అధిష్టాన దైవం రాజశ్యామలా అమ్మవారి యాగ క్రతువు కూడా ప్రారంభమైంది. రాజన మంత్రంతో హవన పూర్వకంగా ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు. మోదుగ పువ్వు తరహా విశేష ద్రవ్యాలను యాగంలో వినియోగిస్తున్నారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామివార్లు యాగశాల ప్రవేశం చేసి క్రతువును ప్రారంభించారు. ఐదు రోజులపాటు ఈ యాగం జరుగుతుంది. టీటీడీ నిర్వహణలో శ్రీనివాస చతుర్వేద హవనం కూడా పీఠ ప్రాంగణంలో చేపట్టారు. వేద పండితులు పెద్ద ఎత్తున హవనంలో పాల్గొన్నారు. విద్య, వ్యాపార వృద్ధి కోసం మేధా దక్షిణామూర్తి హోమం నిర్వహించారు. స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామివార్లు తమ కరకమలములతో యజ్ఞ యాగాదులో పాల్గొనే పండితులకు దీక్షా వస్త్రాలను అందజేసారు. వార్షికోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడారు. విశాఖ శ్రీ శారదాపీఠం ఆవిర్భావం గురించి వివరించారు. పూర్వీకులు ఆస్తిపాస్తులు ఇచ్చి నట్లు ఏర్పడిన పీఠం తమది కాదని, ఉపాసనా శక్తితో నిర్మాణమైన పీఠం విశాఖ శారదా పీఠమని స్పష్టం చేసారు. తమ ఉపాసనా విధానం పుస్తకాల్లో దొరికేది కాదని, వైదికంగా ఎవరో చెబితే రాలేదని అన్నారు. తపస్సు ద్వారా పొందిన శక్తితో ఓ మహనీయుని సూచనల

మేరకు తమ ఉపాసనా విధానం ఉందని అన్నారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహంతో యావత్ భారతావనిలోనే శక్తివంతమైన పీఠంగా గుర్తింపు పొందడం గర్వించదగ్గ అంశమని తెలిపారు. మాజీ ప్రధాని పీవీ నుంచి అనేకమంది విశాఖ శారదాపీఠం ద్వారా మహిమలు చూసారని వివరించారు.

ఆగమం లేకుంటే దేవుడే లేడు

పీఠం వార్షికోత్సవాల్లో భాగంగా ఆగమ సదస్సులను చేపట్టారు. తొలిరోజు దాత్తాద వైష్ణవ ఆగమ సదస్సును నిర్వహించారు.

(మిగతా 2లో)

సీనియర్ నటి జమున కన్నుమూత

హైదరాబాద్: సీనియర్ నటి జమున కన్నుమూశారు. ఆమె వయస్సు 86.జమున తెలుగు- తమిళం సహా ఇతర దక్షిణ భారత భాషలలో 200 కి పైగా చిత్రాలలో నటించారు. ఆమె హిందీ సినిమాల్లోనూ నటించారు. మిలన్ (1967)లో ఉత్తమ సహాయ నటిగా ఆమె నటనకు ఫిలింఫేర్ అవార్డు గెలుచుకున్నారు. ఇది మూగ మనసులు (1964)కి హిందీ రీమేక్.జమునకు కుమారుడు వంశీ జాలూరి - కుమార్తె స్రవంతి ఉన్నారు. జమున కర్నాటకలోని హంపీలో జన్మించారు.ఆమె అసలు పేరు జానా బాయి. ఆమె తల్లిదండ్రులు నిప్పింగ్ శ్రీనివాసరావు- కౌసల్యాదేవి. జమున తల్లిదండ్రులు కులాంతర వివాహం చేసుకున్నారు. ఇది ఆ కాలంలో చాలా అరుదు. ఆమె తండ్రి బ్రాహ్మణుడు కాగా.. జమున తల్లి వైశ్య కులానికి చెందిన వారు.స్వగతంలోకి వెళితే...

పాఠశాలలో స్టేజ్ నటిగా కెరీర్ ప్రారంభించిన జమున తన తల్లి ప్రోత్సాహంతో గాత్ర సంగీతం - హార్మోనియం నేర్చుకుంది. డా.గరికిపాటి రాజారావు తను నటించిన 'మా భూమి' అనే స్టేజ్ షో చూసి 1952లో తన 'పుట్టిల్లు' చిత్రంలో నటించే అవకాశం ఇచ్చారు. జమున భర్త జాలూరి రమణరావు SV యూనివర్సిటీలో జువాలజీ ప్రొఫెసర్‌గా పనిచేశారు. ఆమెను 1965లో వివాహం చేసుకున్నారు. భర్త 10 నవంబర్ 2014న 86వ ఏట గుండెపోటుతో మరణించారు. జమున మృతి పట్ల మూవీ ఆర్టిస్టుల సంఘం (మా) సహా తెలుగు సినీ ప్రముఖులు.. పలువురు నాయకులు సంతాపం తెలిపారు. అరుదైన తెలుగు కథానాయిక...

జమున లేదా జమునా రమణారావు (1936 ఆగస్టు 30 - 2023 జనవరి 27) తెలుగు సినిమా నటిగా ఖ్యాతి పొందించారు. తెలుగు మాతృభాష కాకపోయినా తెలుగునేలలో పెరిగి.. తెలుగు చలన

(మిగతా 2లో)

నాణ్యమైన జీవ ఉత్పత్తులు మాత్రమే ఆరోగ్య వ్యవస్థకు చేరేలా ఎన్‌బిబి కీలక పాత్ర

విజయవాడ, (సీఐబీ): నాణ్యమైన జీవ ఉత్పత్తులు మాత్రమే ఆరోగ్య వ్యవస్థకు చేరేలా చూడటంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోలాజికల్స్ (ఎన్‌బిబి) కీలక పాత్ర పోషిస్తోంది, తద్వారా అందరికీ నాణ్యమైన ఆరోగ్యం , శ్రేయస్సును అందించాలన్న మన గౌరవ ప్రధాన మంత్రి లక్ష్యాన్ని బలోపేతం చేస్తోంది.''.

ఈ రోజు ఢిల్లీ లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బయోలాజికల్స్ (ఎన్ ఐ బీ) నిర్వహించిన నేషనల్ సమ్మిట్ ఆన్ క్వాలిటీ ఆఫ్ బయోలాజికల్స్ లో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ వీడియో ప్రసంగం ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వీకే పాల్ కూడా వర్చువల్ గా ఈ సదస్సును ఉద్దేశించి ప్రసంగించారు.

బయోలాజికల్స్ నాణ్యత హామీ కి సంబంధించిన వివిధ అంశాలపై పరస్పర చర్య కోసం వాటాదారులు, నియంత్రణ అధికారులు ,విద్యావేత్తలను ఏకతాటిపైకి తీసుకురావడానికి ఈ నేషనల్ సమ్మిట్ వేదికగా పనిచేస్తుంది. ప్రభుత్వ 'ఆరోగ్య భారతం' భావనను బలోపేతం చేసేలా ప్రజారోగ్యాన్ని ప్రోత్సహించడానికి ,పరిరక్షించడానికి సామర్థ్య నిర్మాణం, సాంకేతిక పరిజ్ఞానం పెంపు ,కొత్త జీవజాతుల అభివృద్ధికి ఈ పరస్పర చర్చలు దోహదపడతాయి.

డాక్టర్ మాండవీయ మాట్లాడుతూ "సంప్రదాయ రసాయన మందులతో పాటు బయోలాజికల్ డ్రగ్స్ ఒక ఎంపికగా అవిర్భవించాయి. కోవిడ్-19 మహమ్మారి కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా మెడికల్ ఎమర్జెన్సీ మన బయోఫార్మా , డయాగ్నోస్టిక్ పరిశ్రమ మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రజారోగ్య అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మక అస్త్రంగా రుజువు చేసింది, ఇది సార్వత్రిక సోదర భావం "వసుధైక కుటుంబం",అనే భావనకు అర్థాన్ని ఇచ్చింది" అని అన్నారు.

బహుళ భాగస్వాములను ఒకే వేదికపైకి తీసుకువచ్చినందుకు ఎన్‌బిబిని అభినందించిన కేంద్ర మంత్రి, "ఈ శిఖరాగ్ర సమావేశం భారతదేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాణ్యత హామీ విధానాలలో అంతరం విశ్లేషణకు పునాదిని అందిస్తుంది" అని అన్నారు.

"ఇది దేశంలోని బయోఫార్మా స్యూటికల్స్, ఇన్-విట్రో డయాగ్నోస్టిక్ పరిశ్రమ మౌలిక సదుపాయాలు, సాంకేతికతలను అప్ గ్రేడ్ చేయడానికి ,ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి, ప్రజారోగ్యాన్ని ప్రోత్సహించడానికి, దాని సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

బయోఫార్మా రంగంలో శిక్షణ పొందిన మానవ వనరుల అవసరాన్ని గుర్తించి, జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం దిశగా చొరవ

(మిగతా 2లో)

నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరలో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతంగాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్ శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధనశాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తికరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం
పూర్తిగా చక్కెర రహితం.

భారీ ఏర్పాట్ల మధ్య కొనసాగుతోన్న లోకేష్ 'యువగళం' పాదయాత్ర

చిత్తూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర భారీ ఏర్పాట్ల మధ్య కొనసాగుతోంది. లోకేశ్‌కు రక్షణగా 2 వందల మంది ప్రైవేటు బౌన్సర్లు 4వందల మంది వాలంటీర్లు వెంట ఉన్నారు. వారు కుప్పం నుంచి లోకేషను అనుసరిస్తున్నారు. లోకేష్ పాదయాత్ర కోసం ప్రత్యేక కర్వాన్ వాహనం సిద్ధం చేశారు. పాదయాత్రలో విశ్రాంతి, పార్టీ నేతలతో సమిక్షల కోసం కార్వాన్‌లో అధునాతన ఏర్పాట్లు చేశారు.తొలిరోజు బహిరంగ సభలో రాష్ట్ర వ్యాప్తంగా నేతలు పాల్గొననున్నారు. ముందుగానే కుప్పం చేరుకున్న పార్టీ నేతలు బహిరంగ సభ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సభా వేదికపై 300 మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వ్యక్తిగత పర్యవేక్షణలో సభా ఏర్పాట్లు జరిగాయి. వాలంటీర్లు పాదయాత్ర మొత్తం లోకేశ్‌తో పాటు కొనసాగే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతకుముందు లోకేష్ లక్ష్మీపురం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే హెబ్రాన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో ప్రార్థనలు చేశారు. తర్వాత అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కుప్పం బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి కూడా లోకేష్ నివాళులు అర్పించారు. యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు కుప్పంకు వచ్చారు. దీంతో పసుపు జెండాలు, టీడీపీ శ్రేణులతో సందడితో కుప్పం పసుపుమయంగా మారింది.

ఇప్పుడుకిప్పుడు లోక్‌భ ఎన్నికలు జరిగితే బిజెపి కి 284 సీట్లు

లోకసభ ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం మాత్రమే మిగిలి ఉంది. అయితే దేశ ప్రజలు నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నట్లు వెల్లడించింది. ఇప్పుడుకిప్పుడు లోక్‌భ ఎన్నికలు జరిగితే భారతీయ జనతా పార్టీ 284 సీట్లు గెలుచుకుంటుందని సర్వే వెల్లడించింది.

కాగా కాంగ్రెస్ గతంతో పోల్చితే బాగా మెరుగుపడింది. ఇప్పుడుకిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 191 సీట్లు గెలుచుకుంటుందని సర్వేలో తేలింది. ఈ సర్వే కోసం మొత్తం 140917 మంది అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ పనితీరుపై 72 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేసినట్లు సర్వేలో తేలింది. మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్ జనవరి ఎడిషన్ ప్రకారం.. ద్రవ్యోల్బణం కొవిడ్ %--%19 మహమ్మారి గత మూడేళ్లుగా వైన బెదిరింపులు ఉన్నప్పటికీ నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వంపైప్రజలు మొగ్గుమొపుతున్నారు.వరుసగా దాదాపు తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్న తర్వాత కూడా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనితీరుపై 67 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టు 2022 నుండి ఈ సంఖ్య 11 శాతం పెరగడం విశేషం.ఆగస్ట్ 2022లో ఎన్డీఏ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసినవారు 37 శాతం ఉండగా అది ఇప్పుడు 18 శాతానికి తగ్గిందని సర్వే తెల్పింది.కొవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ అతిపెద్ద విజయమని 20 శాతం మంది అభిప్రాయపడ్డారని సర్వే వెల్లడించింది. 14 శాతం మంది ఆర్టికల్ 370ని రద్దు చేయడం ఎన్డీఏ ప్రభుత్వ విజయమని అభిప్రాయపడ్డారు. కాగా సర్వేలో పాల్గొన్న వారిలో 12 శాతం మంది అయోధ్యలో రామమందిరం నిర్మించడం మోడీ ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయమని పేర్కొన్నారు.ఇక ఎన్డిఏ ప్రభుత్వ అతిపెద్ద వైఫల్యం ఏమిటని అడిగిన ప్రశ్నకు.. 25 శాతం మంది ధరల పెరుగుదల అని చెప్పారు. అయితే 17 శాతం మంది నిరుద్యోగాన్ని పరిష్కరించడంలో వైఫల్యం అని అభిప్రాయపడ్డారు. అలాగే కొవిడ-19 మహమ్మారిని ఎదుర్కోవడం ఎన్డిఏ ప్రభుత్వ అతిపెద్ద వైఫల్యమని ఎనిమిది శాతం మంది చెప్పారు.కాగా ప్రతిపక్ష నేతగా కేజ్రీవాల్ కి 24 శాతం మంది మమతా బెనర్జీకి 20 శాతం మంది రాహుల్ గాంధీకి 13 శాతం మంది మద్దతు తెలిపారు.రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న జోడో యాత్రతో కాంగ్రెస్ జాతకం మారదని 37 శాతం మంది అభిప్రాయపడ్డారు. అయితే ప్రజలతో అనుసంధానమయ్యేందుకు వారి సమస్యలు తెలుసుకునేందుకు ఈ యాత్ర ఉపకరిస్తుందని 29 శాతం మంది చెప్పారు.

రథసప్తమి సందర్భంగా అనకాపల్లి మండలం రాజుపాలెం శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని అనకాపల్లి ఎస్పీ గౌతమి సాలి, అడిల్ ఎస్పీ విజయ్ భాస్కర్ సందర్శించి రథసప్తమి సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

జానకిరామరాజు గృహప్రవేశానికి హాజరైన ప్రముఖులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 82 వ వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. స్థానిక నర్సింగరావుపేటలో నిర్మించిన నూతన గృహప్రవేశం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంబూడి ముత్యాల నాయుడు, వైకాపారాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు మాజీ మునిసిపల్ చైర్మన్ కొణతాల జగన్, పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అరకులోయ, (విశాఖ సమాచారమ్): జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జోడోయాత్ర కొనసాగింపుగా దేశ నలుమూలల ఈనెల 26 నుండి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ఈరోజు దద్దరిల్లిపోయింది.

ఆ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ హెూదాలో పాచెంటి శాంత కుమారి పాల్గొనడం జరిగింది అనంతరం విలేకరుల సమావేశంలో శాంత కుమారి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి వైఫల్యాలు, గతంలో కాంగ్రెస్ దేశానికి ఏం చేసింది, వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ఏమి చేస్తుంది అనే అంశాలను కరపత్రాల రూపంలో ప్రచారం చేయడం జరుగుతుందని, మోడీ దేశాన్ని అప్పులకుప్ప చేశారన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, ఎరువులు, నిత్యవసరాలు ధరలు సామాన్యునికి అందుబాటులో లేవన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వకుండా చట్టంలోని అంశాలు అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్‌కు మోడీ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని తెలిపారు. అప్పుల అవినీతి అరాచక జాద మధ్య డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా తయారైందన్నారు. ప్రతిపక్షాల సభలకు ర్యాలీలకు పాదయాత్రలకు సవా లక్ష అంక్షలు పెట్టడం సమంజసం కాదని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌ను ఓటమి భీతియా వెంటాడుతున్నట్లు స్పష్టమవుతున్నదన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపిసీసీ సెక్రెటరీ శ్రీ క్రిస్టఫర్ తిలక్ ఏపిసీసీ మెంబర్ బొడ్డుపల్లి సత్యవతి వర్కింగ్ ప్రెసిడెంట్ పి రాకేష్ రెడ్డి పరగడ రమేష్ రుత్తల శ్రీరామమూర్తి సింహాద్రి నాయుడు గొంప గోవిందరాజు అంబటి రామకృష్ణ డోలా శ్రీనివాస్ వివిధ ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొనడం జరిగింది.

గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో హాథ్ సే హాథ్ జోడో

లిక్కర్ పాలసీ ఈడీ కేసు లో శరత్‌చంద్రారెడ్డి కి రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్

న్యూఢిల్లీ: లిక్కర్ పాలసీ ఈడీ కేసు లో నిందితుడు శరత్‌చంద్రారెడ్డి కి రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ.2 లక్షల పూచీకత్తుపై జస్టిస్ నాగ్ పాల్ ధర్మాసనం 14 రోజుల బెయిల్ మంజూరు చేసింది. నానమ్మ అంత్యక్రియలలో కర్మకాండలు జరపాల్సిన నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇచ్చింది.జనవరి 25వ తేదీ సాయంత్రం శరత్ చంద్రారెడ్డి నానమ్మ చనిపోయారు. ఆమె అంత్యక్రియలు, కర్మకాండల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రెండు వారాల బెయిల్ ఇవ్వాలని శరత్ తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. శరత్ తండ్రి విదేశాల్లో ఉండేవారని, నానమ్మ దగ్గరే శరత్ పెరిగారని, ఆమె చివరి కోరిక మేరకు నానమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు శరత్‌ను అనుమతించాలని కోరారు. అయితే గతంలో సుప్రీంకోర్టు తీర్పులను అనుసరించి శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న రౌస్ అవెన్యూ న్యాయస్థానం.. మానవతా దృష్ట్యా ఆలోచించి ఈ మేరకు మధ్యంతర బెయిల్ ఉత్తర్వులు ఇచ్చింది.

(మొదటి పేజీ తరువాయిలు)

జీవితంలో షార్ట్‌కట్స్ వెతుక్కోవద్దు: మోడీ

యువతకు ఒత్తిడి లేని వాతావరణం కోసమే మోదీ పరీక్షా చర్చ కాగా, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఈవెంట్‌లో పాల్గొనేవారు రెండింతలు ఎక్కువయ్యారు. మొత్తం 38.8 లక్షల మంది (31.24 లక్షల మంది విద్యార్థులు, 5.6 లక్షల మంది ఉపాధ్యాయులు, 1.95 లక్షల మంది తల్లిదండ్రులు) వివిధ రాష్ట్ర బోర్డులు, సీబీఎస్ఈ, కేవీఎస్, ఎన్వీఎస్, ఇతర బోర్డుల నుంచి నమోదు చేసుకున్నారు.

పరీక్షా పే చర్చ అనేది యువతకు ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టించడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని పెద్ద ఉద్యమం - 'ఎగ్జామ్ వారియర్స్'లో భాగం. ఈ పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని తొలిసారి ప్రధాని మోదీ 2018, ఫిబ్రవరి 16న నిర్వహించారు.

నేడు జగన్ విశాఖపట్నం పర్యటన

చేరుకోనున్నారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి కుయారుడు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ లీలా ప్రవంతి దంపతులను సీఎం ఆశీర్వదించనున్నారు.

ఆ వెంటనే విశాఖ ఎంపీ సత్యనారాయణ నివాసానికి ముఖ్యమంత్రి వెళ్లనున్నారు. ఎంపీ కుమారుడుశరత్ చౌదరి, జ్ఞానితి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి సీఎం జగన్ వారిని ఆశీర్వదించనున్నారు. ఆ తరువాత ఐపీఎస్ అధికారి విద్యాసాగర్ నాయుడు, భవ్య దంపతులను వారి నివాసంలో ఆశీర్వదించిన తరువాత ముఖ్యమంత్రి తాడేపల్లికి బయల్దేరనున్నారు. ఇప్పటికే మూడు రాజధానుల వ్యవహారం సుప్రీంకోర్టులో ఉంది. ఈ నెల 31న ఈ కేసు సుప్రీంలో విచారణకు రానుంది. ఇదే సమయంలో కోర్టు తీర్పు ఎలా ఉన్నా.. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పాలన చేసే అవకాశం ఉండటంతో ఉగాది నుంచి విశాఖ కేంద్రంగా పాలన ప్రారంభించాలని సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో..విశాఖ నుంచి పాలనకు సంబంధించి సీఎం ఈ పర్యటనలో సంకేతాలు ఏమైనా ఇస్తారా అనే ఆసక్తి మొదలైంది.

విశాఖ శారదాపీఠం వాల్కోకోత్సవాలు ప్రారంభం

సదస్సును ఉద్దేశించి స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ ఆలయాల్లో ఆగమ విధానాలను అమలు చేయడానికి పాటుపడిన పీఠం విశాఖ శ్రీ శారదాపీఠమని గుర్తు చేసారు. సత్యలోకం నుంచి భూలోకానికి భగవంతుని రప్పించేది ఆగమమేనని అన్నారు. ఆగమం తెలియకుండా అర్చకులు గర్భాలయాల్లోనే ప్రవేశించరాదని అన్నారు. ఆగమం లేకుంటే ఆలయాల్లో దేవుడే లేడని, అలాంటి ఆలయాలు కేవలం ప్రదర్శన కేంద్రాలే అవుతాయని తెలిపారు. కొంతమంది ఆచార్యులే పని గట్టుకుని ఆగమాల నిర్వహణలో విభేదాలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. తమిళనాడులో ఆగమ విధానాలను బాగా అమలు చేస్తున్నారని, ఉత్తర భారత దేశంలో అసలు అమలులోనే లేవని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆగమ విధానాలు అమలులో ఉన్నా అసహనాలోపంతో వాటిని పాటించే అర్చకులు కరువయ్యారని అన్నారు. పక్కాగా ఆగమాన్ని అనుసరిస్తున్న అలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ముందుంటుందని తెలిపారు. మహా మహోపాధ్యాయ చిర్రావూరి శ్రీరామ శర్మ, ఆకెళ్ళ విభీషణ శర్మ తదితర పండిత ప్రముఖులు పాల్గొన్నారు.

సీనియర్ నటి జమున కన్నుమూత

చిత్రసీమలో అరుదైన కథానాయికగా గుర్తింపు పొందారు. ఆ రోజుల్లో సావిత్రిని మించిన అందగత్తెగా జమునకు పాలోయింగ్ ఉండేది అంటే అతిశయోక్తి కాదు.జమున 1936 ఆగస్టు 30న హంపీలో పుట్టింది. ఆమె తల్లితండ్రులు నిప్పని శ్రీనివాసరావు కౌసల్యాదేవి. ఆయన ఒక వ్యాపారవేత్త. బాల్యం గడిచింది గుంటూరు జిల్లా దుగ్గిరాలలో. జమునకు ముందుగా నిర్ణయించిన పేరు జానాభాయి. జన్మ నక్షత్రం రీత్యా ఏదైనా నది పేరు ఉండాలని జ్యోతిష్కులు చెప్పడంతో మధ్యలో 'మ' అక్షరం చేర్చి జమునగా మార్చారు. ఉత్తరాదివారు యమునను జమునగా పిలవడంతో ఆమెకు ఆ పేరును అలానే ఉంచారు. సినిమా కోసం ప్రత్యేకంగా ఆమె పేరు మార్చలేదు. సినీనటుడు జగ్గయ్యదీ అదే గ్రామం కావడంతో జమున కుటుంబానికి జగ్గయ్యతో కొంత పరిచయం ఉంది. సహజంగా బెరుకు అంటూ లేని జమున స్కూలులో చదివేకాలంలో నాటకాలపై ఆకర్షితురాలయ్యింది.తెనాలి సమీపంలోని మందూరు గ్రామంలో 'ఖిల్జీ రాజ్య పతనం' అనే నాటిక ప్రదర్శన కోసం ప్రత్యేకంగా జగ్గయ్య జమునను ఎంపిక చేసుకుని తీసుకువెళ్ళాడు. ఇదే నాటికలో మరో ప్రముఖ నటుడు గుమ్మడి వెంకటేశ్వరరావు కూడా నటించాడు. నాటకాలలో ఆమె ప్రతిభ నలుమూలలకూ పాకడం వల్ల సినిమా అవకాశాలు ఆమెను వెతుక్కుంటూ వచ్చాయి. బి.వి.రామానందం తీసిన పుట్టిల్లు ఆమె తొలిచిత్రం. ఆ తరువాత అక్కినేని నాగేశ్వరరావు- జగ్గయ్య- సందమూరి తారక రామారావు తదితర నటుల సరసన నాయికగా నటించింది. 200 చిత్రాల కథానాయికగా జమున చరిత్రలో నిలిచారు. అంతకుమించి ప్రతి తెలుగు లోగిళ్లలో జమున వెలుగులు ఎప్పటికీ ప్రసరిస్తూనే ఉంటాయి.

నాణ్యమైన జీవ ఉత్పత్తులు మాత్రమే ఆరోగ్య వ్యవస్థకు చేరేలా ఎన్ఐబి కీలక పాత్ర

చూపినందుకు ఎన్ ఐబీని ఆయన అభినందించారు. ఎన్ ఐ బీ, బ్లడ్ సెల్, ఎన్ హెచ్ ఎం పరిజ్ఞానం సహకారంతో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 'క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ బయోలాజికల్స్ 'పై శిక్షణ ఇస్తాందని, రక్త సేవలను బలోపేతం చేయడానికి, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి బ్లడ్ బ్యాంక్ అధికారులకు సాంకేతిక సహాయం అందిస్తాందని తెలిపారు. ఈ రంగంలో అర్హత కలిగిన మానవ వనరులను తయారు చేయడానికి శిక్షణా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని ఆయన ఎన్ఐబిని కోరారు.

నవీకరించిన సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన కొత్త జీవశాస్త్రాల కోసం ఫార్మకోపియల్ మోనోగ్రాఫ్ ల అభివృద్ధిని ప్రోత్సహించడానికి అత్యాధునిక విశ్లేషణ వేదికలను ఉపయోగించి అధ్యయనాలను ప్రారంభించాల్సిన అవసరాన్ని డాక్టర్ మాండవీయ వివరించారు. ఇలాంటి ఉత్పత్తులను దేశీయంగా అభివృద్ధి చేస్తే చికిత్సలు సామాన్యులకు మరింత చౌకగా లభిస్తాయని, మన ప్రజారోగ్య వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని ఆయన అన్నారు. "అరుదైన ,నిర్దిష్టం చేయబడిన వ్యాధుల చికిత్స కోసం ఇప్పటికే ఉన్న మందులు, జన్యు చికిత్స, ప్రెమ్ సెల్ థెరపీ, వ్యక్తిగతీకరించిన మందులు వంటి కొత్త ఉత్పత్తి వర్గాలపై అవిష్కరణతో సహా కొత్త జీవ ఔషధాల స్వదేశీ అభివృద్ధిని ప్రోత్సహించడానికి పరిశ్రమ, విద్యావేత్తలు ఇంకా నియంత్రణ నెట్వర్క్ కలిసి పనిచేయాల్సి ఉంటుంది" అని ఆయన అన్నారు.

బయోలాజికల్స్ నాణ్యతపై సమగ్రమైన, నిష్పక్షపాత మదింపులు జరిపేందుకు ఎన్ ఐ బీ ప్రత్యేక స్థానంలో ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ పేర్కొన్నారు. "ఎన్ఐబి కేవలం ఆరోగ్య పరీక్ష లు, మదింపు మాత్రమే దృష్టి పెట్టదు, ఉత్తమ తయారీ పద్ధతులను ప్రోత్సహించడంలో, ప్రతికూల సంఘటనలను పర్యవేక్షించడంలో, నివేదించడంలో ఇంకా జీవశాస్త్రం నాణ్యత, భద్రత దిశగా ఇతర నియంత్రణ సంస్థల ,పరిశ్రమ భాగస్వాములతో కలిసి పనిచేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని ఆమె పేర్కొన్నారు.

బయోఫార్మా పరిశ్రమలో డిజిటల్ జోక్యాలను అవలంబించాల్సిన అవసరాన్ని తెలియచేస్తూ, బయోఫార్మా తయారీదారులు "ఈ విచ్ఛిన్నకర మార్పులను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చెందాలని ,భవిష్యత్తు కోసం బయోప్రాసెస్ నమూనాలను నిర్మించాలని ఆమె కోరారు. రెగ్యులేటర్లు ,టెస్టింగ్ ప్రయోగశాలలు కూడా ఈ అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ,పద్ధతులకు అనుగుణంగా ఉండాలని, తద్వారా ఈ ప్రాణరక్షక మందులు సాధ్యమైనంత వేగంగా మార్కెట్లోకి వస్తాయని అన్నారు.

పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, ఏపీఐలో స్వావలంబన, నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచడం, డిజిటలైజేషన్, రెగ్యులేటరీ సరళీకరణ, ఎగుమతుల వైపు దృష్టి సారించడంపై దృష్టి సారించాలని ఆమె పరిశ్రమ ప్రతినిధులను కోరారు.

ఈ కార్యక్రమంలో కాఫీ టేబుల్ బుక్ ను ప్రముఖులు ఆవిష్కరించారు.

ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్, ఆరోగ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎస్ గోపాలకృష్ణన్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఎఎస్ అండ్ ఎఫ్ఎ, జైదీప్ కుమార్ మిశ్రా, , ఆరోగ్య మంత్రిత్వ శాఖ జేఎస్ రాజన్ వాధ్వాన్, ఎన్ఐబీ డైరెక్టర్ అనూప్ అన్వికర్, ఎన్ఐబీ డిప్యూటీ డైరెక్టర్ (క్వాలిటీ కంట్రోల్) డాక్టర్ హరీశ్ చందర్, ఇంకా కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. టీ హెచ్ ఎస్ టి ఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ప్రమోద్ కుమార్ గార్గ్, ఎయిమ్స్ భోపాల్ అధ్యక్షుడు ప్రొఫెసర్ వైకే గుప్తా కూడా హాజరయ్యారు.

పంచాంగం

శనివారం 28-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : శు. సప్తమి ప. 02.32
నక్షత్రం : అశ్విని రా. 12.30
వర్జ్యం : రా. 08.28 ల 10.06 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

శ్రీవారి భక్తుల కోసం మొబైల్ యాప్ తీసుకువచ్చిన టీటీడీ

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శ్రీవారి భక్తుల కోసం మొబైల్ యాప్ ను తీసుకువచ్చింది. దీనిపేరు 'టీటీ దేవస్థానమ్స్'. దీన్ని జియా ఫ్లాట్ ఫాంపై అభివృద్ధి చేశారు. టీటీ దేవస్థానమ్స్ యాప్ సాయంతో తిరుమలలో స్వామివారి దర్శనం, గదుల బుకింగ్, అర్జిత సేవా టికెట్లు కొనుగోలు చేయవచ్చు.

ఈ యాప్ లో తిరుమల పుణ్యక్షేత్రం చరిత్ర, శ్రీవారి సేవల వివరాలు కూడా ఉంటాయి. అంతేకాదు, టీటీడీ ఆధ్వర్యంలో నడిచే శ్రీ వెంకటేశ్వర భక్తి చానల్ (ఎస్వీబీసీ) కార్యక్రమాలను కూడా ఈ యాప్ లో వీక్షించవచ్చు.

టీటీడీ గతంలో 'గోవింద' అనే యాప్ ను ప్రవేశపెట్టింది. 'గోవింద' యాప్ కు అప్ డేటెడ్ వెర్షన్ ఈ 'టీటీ దేవస్థానమ్స్' యాప్. ఇదివరకే 'గోవింద' యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్న వారు దాన్ని అప్ డేట్ చేసుకుంటే, 'టీటీ దేవస్థానమ్స్' యాప్ లోకి ఆటోమేటిగ్గా ఎంటరవుతారు. లేకపోతే, నేరుగా గూగుల్ ప్లే స్టోర్ లోకి వెళ్లి 'టీటీ దేవస్థానమ్స్' యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ మేరకు టీటీడీ వివరాలు తెలిపింది.

విశాఖ సమాచారమ్
శనివారం 28-01-2023

సింధూ నదీ జలాల ఒప్పందం పై కీలక పరిణామం

సింధూ నదీ జలాల ఒప్పందం పై కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఒప్పందంపై కొంతకాలంగా భారత్-పాకిస్థాన్ మధ్య విభేదాలు కొనసాగుతుండటంతో ఒప్పందాన్ని సవరించుకుందామంటూ దాయాది దేశమైన పాక్‌కు భారత్ నోటీసు ఇచ్చింది. సింధూ శాశ్వత కమిషన్‌కు బాధ్యులైన కమిషనర్ల ద్వారా జనవరి 25న భారత్ ఈ నోటీసులు ఇచ్చినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఐడబ్ల్యూటీ నిబంధనల సక్రమ అమలుపై పాక్ మొండి వైఖరికి నిరసనగా ఈ నోటీసులు పంపాల్సి వచ్చినట్టు భారత్ తెలిపింది.సింధూ జలాల ఒప్పందం అమలుపై పరస్పర ఆమోదయోగ్యమైన మార్గంలో ముందుకు వెళ్దామని భారతదేశం పదేపదే చేస్తున్న విజ్ఞప్తులను పాక్ బేఖాతరు చేస్తోంది. శాశ్వత ఇండస్ కమిషన్‌పై 2017 నుంచి 2022 వరకూ ఐదు సమావేశాలు జరిగినా దీనిపై చర్చించేందుకు పాక్ నిరాకరిస్తూ వచ్చింది. కిషన్ గంగా, రాటిల్ జల విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో నెలకొన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు పాక్ మొండికేస్తోంది. పాకిస్థాన్ పట్టువిడుపులు లేని ధోరణిలో వ్యవహరిస్తుండంతో వరల్డ్ బ్యాంకు ఇటీవల తటస్థ నిపుణుడి అభ్యర్థన, మధ్యవర్తిత్వ కోర్టు ప్రక్రియ రెండింటిని ప్రారంభించింది. అయితే, ఒకే అంశంపై రెండు సమాంతర చర్యలు చేపట్టడం సింధూ జలాల ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని భారత్ ఆరోపించింది. ఈ ఉల్లంఘనల కారణంగానే ఒప్పంద సవరణకు పాక్‌కు భారత్ నోటీసులు పంపినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, భారత్ నోటీసుతో 90 రోజులు లోగా ఇరుదేశాల మధ్య చర్చలు నిర్వహించాల్సి ఉంటుంది. ఇందువల్ల 62 ఏళ్లుగా నేర్చుకున్న పాఠాలతో ఐడబ్ల్యూటీని అప్‌డేట్ చేసేందుకు వీలవుతుందని భారత్ భావిస్తున్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.

ఇండియా-పాక్ మధ్య నదీజలాల పంపిణీకి సంబంధించి సింధూ నదీ జలాల ఒప్పందం 1960 సెప్టెంబర్ 19న కరాచీలో జరిగింది. దీనిపై అప్పటి భారత ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ, పాకిస్థాన్ ప్రధాన మంత్రి అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్ జలాలపై భారతదేశానికి, పశ్చిమ నదులైన సింధూ, చీనాబ్, జీలం నదులపై పాక్ నియంత్రణ ఉంటుంది. కొన్ని ప్రత్యేక పరిస్థితితులను మినహాయిస్తే ఎగువ నదులపై భారత్ ఎలాంటి నిల్వ లేదా నీటి పారుదల వ్యవస్థలను నిర్మించేందుకు వీలులేదని ఈ ఒప్పందం చెబుతోంది. రెండు దేశాల మధ్య సహకారం కోసం సింధు శాశ్వత కమిషన్ ఏర్పాటైంది. దీనికి ఇరుదేశాల కమిషనర్లు బాధ్యులుగా ఉన్నారు. ఏటా ఇరుదేశాల కమిషనర్లు రెండు సార్లు భేటీ అవుతారు. నదీజలాలపై కొనసాగుతున్న ప్రాజెక్టులను పర్యటించి తనిఖీ చేస్తారు. ఈ ఒప్పందంలో ప్రపంచ బ్యాంకు పాత్ర కూడా పరిమితమే. విధానపరమైన బాధ్యతలను మాత్రమే నిర్వహిస్తూ, విభేదాలు తలెత్తిన సమస్యలో ఇరువర్గాలు కోరితేనే జోక్యం చేసుకుంటుంది.

పోక్సో కేసులు, స్పందన ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఫిబ్రవరి 11న జరిగే లోక్ అదాలత్ లో దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసులు తగ్గించేల చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి అన్నారు.

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నెల వారి నేరా సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ గౌతమి శాలి., పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తీవ్రమైన, సాధారణ పెండింగ్ కేసులు, ముఖ్యంగా ఆస్తి దొంగతనాలు, పోక్సో కేసులు దర్యాప్తును సమీక్షించి, సూచనలు చేశారు.

రహదారి ప్రమాదం అంటే వ్యక్తి రోడ్డుపై పడటం కాదు ఒక కుటుంబం రోడ్డును పడడం. అలాంటి రహదారి ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించి, మన తోటి వారిని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలి. రహదారి ప్రమాదాల్లో అధిక ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వల్ల జరుగుతున్నాయి.నసైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన ప్రమాదాలలో ఎంతో మంది అసువులు బాస్తున్నారు. మరి కొంతమంది శాశ్వత అంగవైకల్యం కలిగి జీవితాంతం ఇతరులపై ఆధార పడవలసి వస్తుంది. మరి ముఖ్యంగా హెల్మెట్, సీట్ బెల్ట్, ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపడం, నిర్లక్ష్య పూరితమైన వ్యవహార శైలితో ప్రమాదాల బారిన పడుతున్నారు.ఎస్.హెచ్.ఓ లు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటించేలా, సీట్ బెల్టు, హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.తరచూ ప్రమాదాల సంభవించే ప్రదేశాలలో లైటింగ్, వేగ నియంత్రణలు, సూచిక బోర్డులు, రేడియం స్టిక్కర్స్ తో ఉన్న డ్రమ్ములను, ఎన్ హెచ్ 16 అనధికార మార్గాలను మూయించే విధంగా సంబంధిత శాఖల సమన్వయంతో ఏర్పాటు చేయాలన్నారు.

ఫిబ్రవరి 11వ తేదీన జరిగే లోకదాలత్ లో కేసుల్లోని ఇరుపార్టీలను పిలిచి కౌన్సిలింగ్ చేయాలని, త్వరితగతిన వారి సమస్యలకు పరిష్కారానికి ఇరు పార్టీలు అంగీకరించిన మీదట లోక్ అదాలత్ పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ బి.సునీల్, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, దిశా డిఎస్పీ మళ్ల మహేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, లక్ష్మణ్ మూర్తి, అప్పలనాయుడు, ఎస్సైలు రామారావు, రఘువర్మ జిల్లా సిబలు , ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శుక్రవారంకుప్పంలో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలోపాల్గొన్న మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ. **అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)**

ఉచిత క్యాన్సర్ పరీక్షల మెగా మెడికల్ క్యాంపు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రసిద్ధి చెందిన గవరపాలెంశ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవ సందర్భంగా దివంగత కొణతాల లక్ష్మీనారాయణ, సూర్య కళ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు డాక్టర్ కొణతాల నగేష్,కొణతాల జగదీష్ ఆధ్వర్యంలో శుక్రవారం గవరపాలెం పాల్స్ సెంటర్ మళ్ల జగన్నాథ్ కళ్యాణ మండపంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్ అధునాతన పరికరాలతో క్యాన్సర్ పరీక్షలు పీటితోపాటు అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, హాస్పిటల్ డైరెక్టర్ టి వెంకట రమణారెడ్డి, కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, గౌరీ పరమేశ్వరుల ఆలయ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కోశాధికారి కొణతాల నూకమహాలక్ష్మి నాయుడు, ఆలయప్రతినిధులు కొణతాల శ్రీ శ్రీనివాసరావు, దొడ్డి భోగేష్. బుద్ధ లక్ష్మణ్, ఏళ్ళా సత్యనారాయణ, గండేపల్లి మురళి, పెంటకోట లక్ష్మీనారాయణ, మళ్ళ రాజు, కొణతాల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారనున్న ఉపరితల ఆవర్తనం

ఆంధ్రప్రదేశ్ లో వాతావరణం మారనుంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో తూర్పు భూమధ్య రేఖా ప్రాంతానికి అనుకొని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ రోజు అది అల్పపీడనంగా మారనుంది. అనంతరం పశ్చిమ వాయవ్య దిశగా ఈ అల్పపీడనం మూడు రోజులపాటు నెమ్మదిగా కదులుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 29, 30 తేదీల్లో ఏపీలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది. ప్రధానంగా దక్షిణ కోస్తాంధ్రలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

సాధారణంగా జనవరి మొదటి వారం తర్వాత బంగాళాఖాతంలో అల్పపీడనాలు ఏర్పడవు. అయితే, ప్రస్తుతం సముద్రంపై తేమ అధికంగా ఉండటంతో ఉపరితల ఆవర్తనం, అల్పపీడనం ఏర్పడటానికి కారణం అవుతోందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా, ఏపీలో చలి తీవ్రత కొనసాగుతోంది. ఉత్తర కోస్తా, రాయలసీమలో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలతోపాటు రాయలసీమలో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా నమోదవుతున్నాయి.

అప్పుడు ఒంటెలు.. ఇప్పుడు పక్షులు.. చంపేస్తున్న దేశాలు!

ఔను! ఓ రెండేళ్ల వెనక్కి వెళ్తే.. ఆస్ట్రేలియా దేశంలో నీటి ఎద్దడి ఏర్పడింది.దీంతో ప్రజలు చెలమలను వెతుక్కుం టూ.. నీటి కోసం.. కొన్ని కిలో మీటర్ల దూరం పయనించేవారు. అదేసమయంలో ఎడారి ఓడగా పేరున్న ఒంటెలు కూడా నీటిని ఎక్కువగా తాగేయడంతో.. చెలమల్లోనూ నీటి చుక్కదక్కలేదు.

దీంతో ప్రజలుదాహార్తిని తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారు. దీంతో ప్రభుత్వమే సైన్యాన్ని రంగంలోకి దింపి.. వేల సంఖ్యలో ఒంటెలను హత మార్చిన ఘటన ప్రపంచాన్ని సైతం నివ్వెర పోయేలా చేసింది.

ఇక ఇప్పుడు.. కెన్యాలో ప్రభుత్వమే పక్షులను చంపేందుకు ప్రత్యేకంగా ఒక చట్టం తీసుకువచ్చింది. అంతేకాదు.. దీనిని యుద్ధప్రాతిపదికన అమలు చేసేందుకు చర్యలు కూడా ఏపట్టింది. దీనికి కారణం.. అరుగాలం శ్రమించి పండించిన పంటను కళ్లముందే ఆ పక్షలు నాశనం చేయడం.

పక్షుల బెడదను తట్టుకోలేక ఏకంగా కెన్యా ప్రభుత్వమే రంగంలోకి దిగి బడ్జెట్లో కేటాయింపులు చేయాలని నిర్ణయించింది. 2021లో భారత్లోని కొన్ని ప్రాంతాల్లో మిడతల దండు పొలాలపై దాడి చేశాయి. అచ్చం అలానే కెన్యాలో కూడా క్యూలియా పక్షులు అక్కడి పరి పొలాలపై గుంపులుగా వాలి మూడొంతుల పంటను తినేస్తున్నాయి.

అసలే కరవుతో అల్లాడుతున్న కెన్యా ఈ పిచ్చుకల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతోంది. అక్కడి ప్రభుత్వం ఆఖరి అస్త్రంగా సుమారు 60 లక్షల క్యూలియా పక్షులను చంపాలని నిర్ణయించింది. క్యూలియా పక్షులు అచ్చం పిచ్చుకల్లా ఉంటాయి. ఈ పక్షులు పెద్ద ఎత్తున సంతానోత్పత్తి చేస్తాయి. ఇవి ప్రధానంగా గడ్డి విత్తనాలు తింటాయి.

కెన్యాలోని కొన్ని ప్రాంతాల్లో మూడొంతుల పంటలను క్యూలియా పక్షులు తినేస్తున్నాయి. పంటలను రక్షించుకోవడానికి రైతులు పెద్ద ఎత్తున క్రిమిసంహారకాలను వాడి పక్షులను మట్టుబెడుతున్నారు. కెన్యా ప్రభుత్వం కూడా స్వయంగా రంగంలోకి దిగి ఏకంగా 60 లక్షల క్యూలియా పక్షులను అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు చేయనుంది. ఇదీ.. సంగతి!!

ఫిర్యాదు అందిన వెంటనే విచారణాధికారిని నియమించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): స్పందనలో అందిన ఫిర్యాదులపై తక్షణమే విచారణాదికారిని నియమించి తగు విచారణ జరిపి సమస్యకు పరిష్కార చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో పిఒ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి తరచూ స్పందన ఫిర్యాదులపై సమీక్షిస్తున్నారని, జిల్లాలోని అధికారులు ఫిర్యాదులపై వెంట వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని, వెబ్సైట్ లో ఫోటోలతో సహా అప్ లోడ్ చేయాలని సూచించారు. సామాజిక, ఆర్థిక సమస్యలను గుర్తించి సామాజిక సమస్యలను నాణ్యవంతంగా పరిష్కరించాలని, ఆర్థిక సమస్యలపై తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి నిధులు విడుదలైన వెంటనే సమస్య పరిష్కరించాలని ఆ మేరకు ఫిర్యదుదారుకు సమాధానం పంపాలని సూచించారు.

శుక్రవారం జరిగిన స్పందనకు వివిధ అంశాలపై 42 ఫిర్యాదులు అందాయి. ముఖ్యంగా పింఛన్ అందలేదని, ఉపాధి కల్పించాలని, ఎన్ఆర్ఇజిఎస్ లో చేసిన పనులకు బిల్లులు అందలేదని, అంగన్వాడి కేంద్రంలో త్రాగు నీటి సమస్య, సోలార్ పెన్సింగ్ మంజూరు చేయాలని రహదారుల నిర్మాణానికి సంబంధించిన ఫిర్యాదులు అందాయి.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

28 ఏళ్ల కోడలిని పెళ్లాడిన 70 ఏళ్ల మామ

ఉత్తర్‌ప్రదేశ్‌లో వింత ఘటన జరిగింది. 70 ఏళ్ల మామ 28 ఏళ్ల కోడలిని పెళ్లి చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. గోరఖ్‌పుర్ జిల్లాలోని ఛసియా ఉమ్రూమ్ గ్రామంలో కైలాశ్ యాదవ్ అనే వ్యక్తి నివసిస్తున్నాడు. 12 ఏళ్ల క్రితం ఆయన భార్య చనిపోయింది. వారికి నలుగురు సంతానం కాగా, అందరూ వివాహాలు చేసుకొని వేరు కాపురాలు పెట్టారు. కొన్నేళ్ల క్రితం కైలాశ్ మూడో కుమారుడు చనిపోయాడు. దీంతో అతడి భార్య పూజ ఒంటరిగా మిగిలింది. ఇదిలా ఉండగా ఇటీవలే కైలాశ్ తన కోడలు పూజను స్థానికంగా ఉన్న గుడిలో పెళ్లి చేసుకున్నాడు. పూజ నుదుట కైలాశ్ సింధూరం దిద్దాడు. అనంతరం ఇద్దరూ పూల దండలు మార్చుకుని ఒక్కటయ్యారు.

మజ్జి శ్రీనివాస్ (చిన్న శ్రీను) కుమార్తె నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షుడు, వైసీపీ విజయనగరం జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ (చిన్న శ్రీను) కుమార్తె సిరిసహస్ర, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు కుమారుడు ప్రదీప్ నిశ్చితార్థ వేడుక భోగాపురం సమీపంలోని సన్ రే రిసార్ట్ లో శుక్రవారం జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అతని కుటుంబ సభ్యులతో సహా పాల్గొని నిశ్చితార్థ వధూవరులను ఆశీర్వదించారు.

హెచ్‌1బీ వీసాల మోసాలు : అమెరికాలో 8మంది భారతీయులే సూత్రధారులు

అమెరికాలో భారతీయుల మోసాలు పెరిగిపోతున్నాయని ఇటీవల జరుగుతున్న పరిణామాలను బట్టి తెలుస్తోంది. ఇటీవల పలు స్కాంలో భారతీయుల పాత్రలు పెద్ద ఎత్తున వెలుగుచూస్తున్నాయి. ఓ మెడికల్ స్కాం.. యాపిల్ కంపెనీలో కుంభకోణంలో భారతీయుల పాత్ర బయటపడింది. నిన్న భారీ వ్యభిచార కుంభకోణంలోనూ ఓ తెలుగు వ్యక్తి పాత్ర ఉన్నట్టు పోలీసుల విచారణలో తేలింది.

తాజాగా హెచ్‌1బీ వీసాల మోసాల కేసులో 8మంది భారతీయులే సూత్రధారులు అని అమెరికన్ ఎఫ్బీఐ తేల్చింది. హెచ్-1బీ వీసాల కోసం తప్పుడు దరఖాస్తులు.. పిటిషన్లను దాఖలు చేసి పథకానికి సంబంధించి వీసా మోసంతో కూడిన రాకెటింగ్ మోసాన్ని ఎఫ్బీఐ బట్టబయలు చేసింది. ఈ కేసులో 8 మంది భారతీయ అమెరికన్ వ్యక్తులు ఇందుకోసం ఏకంగా ఒక సంస్థను పెట్టుకున్నారని ఎఫ్బీఐ పేర్కొంది.

ఈ హెచ్‌1బీ వీసాల మోసం కేసులో భాస్కర్ సవాని (56) అరుణ్ సవాని (55) నిరంజన్ సవాని (51) అమిన్ ధిల్లాన్ (45) అలెక్సాండ్రా రాడోమియాక్ (44)లను సూత్రధారులుగా ఎఫ్బీఐ పేర్కొంది. వీరు అందరూ మోంట్‌గోమరీ కౌంటీకి చెందినవారని తెలిసింది. బక్స్ కౌంటీకి చెందిన సునీల్ ఫిలిప్ (56) వికేశ్ సవానీ (35) భరత్కుమార్ పరసానా (55) మరియు హితేష్కుమార్ గోయాని (29) అయోవా నివాసి పియూషా పటేల్ (41)లు ఈ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నట్టు తెలిపింది. విచారణ అనంతరం నిందితులు భాస్కర్ అరుణ్ నిరంజన్ సవానీ పీయూషా పటేల్లపై వీసా మోసం అభియోగాలు మోపారు.

ఈ నేరారోపణలో సవానీ సోదరులు ఒక క్రిమినల్ ఎంటర్ప్రైజ్ను నిర్మించారని ఇది బహుళ వీసా వైర్ మోసాల ద్వారా మిలియన్ల డాలర్లను సేకరించడంలో వారికి సహాయపడిందని ఎఫ్బీఐ ఆరోపించింది.. మనీలాండరింగ్ హెల్త్కేర్ స్కీమ్ మోసం మెయిల్ మోసాలకు కూడా అభియోగాలు మోపారు. ఈ బృందం కేవలం మెడిసిడ్ పథకం ద్వారా $80 మిలియన్లకు పైగా మోసం చేసిందని తేల్చారు.

ప్రభుత్వం నుండి వచ్చిన నివేదిక ప్రకారం.. దోషులుగా తేలితే భాస్కర్ అరుణ్ మరియు నిరంజన్ సవానీలు వరుసగా 430 సంవత్సరాల జైలు శిక్ష 425 సంవత్సరాల జైలు శిక్ష మరియు 115 సంవత్సరాల జైలు శిక్షను అనుభవించవచ్చు. భాస్కర్ -అరుణ్ సవానీలు $10750000 నిరంజన్ సవాని $2750000 జరిమానాలను ఎదుర్కొంటున్నారు.

ఈ కుట్రలోని ఇతర సభ్యులు గణనీయమైన శిక్షలను ఎదుర్కొంటున్నారు. ప్రతివాది సునీల్ ఫిలిప్ 105 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు $1750000 జరిమానాలను ఎదుర్కొంటాడు. ప్రతివాది అమిన్ ధిల్లాన్ 110 సంవత్సరాల జైలు శిక్ష మరియు సుమారు $2500000 జరిమానాలను ఎదుర్కొంటాడు. ప్రతివాది అలెక్సాండ్రా రాడోమియాక్ 50 సంవత్సరాల జైలు శిక్ష మరియు సుమారు $1000000 జరిమానాలను ఎదుర్కొంటాడు. భారతీయుల మరో మోసం వెలుగుచూడడం కలకలం రేపింది. ఈ కేసులో ఎలాంటి నిజాలు బయటపడుతాయన్నది వేచిచూడాలి.

అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర జరుగుతోంది

సజ్జల సంచలన వ్యాఖ్యలు

అమరావతి: వైఎస్ వివేకా హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి సీబీఐ నోటీసులు జారీ చేయడంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు ఆ పార్టీలో నెంబర్ టూగా చలామణి అవుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. సీఎం జగన్ కు బంధువు అయిన వైఎస్ అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర జరుగుతోందని సజ్జల సంచలన వ్యాఖ్యలు చేశారు. టీజేపీలోని టీడీపీ స్లీపర్ సెల్స్ (పరోక్షంగా సుజనా చౌదరి సీఎం రమేశ్ వంటి వారిని ఉద్దేశించి) వైఎస్ అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా చక్రం తిప్పుతున్నారని సజ్జల ఆరోపించారు.కాగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై సజ్జల మండిపడ్డారు. పవన్ ఏ ప్రాతిపదికన ఆ వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక అంశంపై మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ కంటే ఎక్కువ నిధులు మంజూరు చేస్తోందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వంలో ఐదేళ్లలో ఎస్సీ ఎస్టీలకు రూ.33 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు. సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం మూడేళ్లలోనే ఎస్సీ ఎస్టీలకు రూ.48 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు.చంద్రబాబు స్క్రిప్టు చదివే "విజటింగ్ గెస్ట్" పవన్ కల్యాణ్ అని సజ్జల తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు చేతిలో పవన్ రిమోట్ ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. పాత్రులపై పవన్ కళ్యాణ్ మూడు అప్పన్స్ వింటుంటే నవ్వు వస్తోందని చెప్పారు. లాభం లేకున్నా చంద్రబాబుకు మద్దతివ్వడం వల్ల కలిగే నాలుగో అప్పన్ ఏమిటో కూడా చెప్పాలని పవన్ ను కోరారు.తమ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి వైఎస్ జగనేనని తేల్చిచెప్పారు. మరి టీడీపీ జనసేన కూటమిలో ముఖ్యమంత్రి అభ్యర్థి పవన్ లోకేష్ చంద్రబాబుల్లో ఎవరో చెప్పాలని కోరారు.ప్రతిపక్షాలకు వైఎస్సార్సీపీ భయపడడని సజ్జల తేల్చిచెప్పారు. టీడీపీ జనసేన విడివిడిగా పోటీ చేసినా కలిసి పోటీ చేసినా ఎన్నికలను ఎదుర్కొనేందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాల పొత్తులకు సంబంధించి వైఎస్సార్సీపీ గెలుపు అవకాశాలపై ఎలాంటి ప్రభావం లేదన్నారు.కాగా సజ్జల వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వైఎస్ అవినాష్ రెడ్డిని వైఎస్ వివేకా హత్య కేసులో విచారణకు రావాలని సీబీఐ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి 28న హైదరాబాద్ లో విచారణకు అవినాష్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఆయనను అరెస్టు చేసే అవకాశముందనే ప్రచారం కూడా సాగుతుండటం గమనార్హం. ఈ నేపథ్యంలో సజ్జల వ్యాఖ్యలు హాట్ టాపిక్ గా మారాయి. అవినాష్ రెడ్డిపై రాజకీయ కుట్ర చేయాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కల్వరి బాప్టిస్టు చర్చి ట్రస్టు చారిటబుల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అరకులోయ, (విశాఖ సమాచారమ్): మండలంలోని అరకు గ్రామం అరకు సంతబయలులో కల్వరి బాప్టిస్టు చర్చి ట్రస్టు చారిటబుల్ (అల్లిపురం) ఆధ్వర్యంలో ఉచిత వైద్య వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అరకు నియోజకవర్గం శాసన సభ్యులు చెట్టి పాల్గుణ ఈ వైద్య శిబిరం ముందుగా శాసన సభ్యులు గారు రిబెన్ కట్ చేసి ప్రారంభం చేశారు ప్రారంభానికి హాజరై ఎమ్మెల్యే గారికి ట్రస్ట్ మేనేజర్ సన్మానం చేసిన అనంతరం వైద్య శిబిరం ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి అరకు శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజలకు తోడు నిలుస్తున్న ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగుడ మండలం జెడ్పీటీసీ లిచట్రీ జానకమ్మ గారులి మాజ జెడ్పీటీసీ శ్రీరాములు గారు స్థానిక ఎంపిటిసి లోతుగడ్డె వర్మాలమ్మ గారు అరకు సర్పంచ్ గుగ్గుడు శారద గారు వైసీపీ నాయకులు నాగేశ్వరరావు గారు,సుమన్ గారు కల్వరి ట్రస్ట్ సభ్యులు,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాడు జెండా ఎగరవేయడానికి మరియు జనవరి 26 నాడు జెండా ఆవిష్కరించడానికి తేడా ఏంటో తెలుసా..?

ఆగస్టు 15, 1947న స్వేచ్ఛావాయువులు పీల్చుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజున దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం.

అయితే ఆగస్టు 15న జెండా ఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవిష్కరించడానికి మధ్య చిన్న తేడా ఉంది.

ఆ తేడా ఏమిటో తెలుసుకుందాము

ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

ఆగస్టు 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు. మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది.

గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికీ దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారు. ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు.

గమనిక: ఇక్కడ జనవరి 26 నాడు జెండాను already కర్ర/పోల్ కి పైన కట్టి ఉంచుతాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగము అనేది గమనించాలి).

దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జండా ఎగురవేయడానికి.. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది.

స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు.

అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు.

అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను ఎగురవేస్తారు (Flag Hoisting).

గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు (Flag Unfurling).

ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే .. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి.

స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం ఎర్రకోటలో జరుగుతుంది.

గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాజ్‌పథ్‌లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.

ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు.(చదువుకున్న వాళ్లకు కూడా చాలా వరకు తెలియదు).

400 సంవత్సారాలు భారత్ వైపూ కన్నెత్తి చూడడానికి, వెన్నులో వణుకు పుట్టించిన అరివీర భయంకరుడు

అరబ్బుల పాలిట యమకింకరుడు 36 మంది ముస్లిం రాజులు బయపడి వారి కూతుళ్లతో పెళ్ళి చేసి అల్లుడిగా చేసుకున్నా ఆజానుబాహుడు,సనాతన వైదిక ధర్మం రక్షణలో జీవితం చరితార్థం చేసుకున్న మహాకాళీశ్వరుని మహా భక్తుడు **బప్పా రావల్**

ఇంతటి అరివీర భయంకరయోధుడి చరిత్ర విన్న హృదయం గర్వంతో ఉప్పొంగుతుంది.

చరిత్రపుటల్లో కాదు కదా! ఆ యోధుడు కనీస చిత్రపటం కూడా మనకు దొరకదు, ఇదీ మన దౌర్భాగ్యపు చరిత్ర.

ఏ.... నమ్మకం కలగడం లేదా...

అయితే ఈ యోధుడు గురించి తెలుసుకుందాం పదండి.

భారతదేశ చరిత్రలో గొప్ప వీరుల చరిత్ర మాయం చేసినా ఘనత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కు అనగా మొట్ట మొదటి విద్య శాఖ మంత్రి కీ దక్కుతుంది.

వీడితో పాటు కమ్యూనిస్టు చరిత్రకారులు కలిసి చేసిన కుట్రలో ఎంతో మంది వీరుల అందరూ కూడా కనుమరుగై పోవడం జరిగింది.

భారతదేశం చరిత్రలో ఎందరో గొప్ప వీరులు ఉండగా మనకి చరిత్ర మార్చి వేరే దేశం నుంచి వచ్చిన మహమ్మద్, ఘజిని , అక్బర్,బాబర్, తుగ్లక్,మోరీ లాంటి వాళ్ల గురించి గొప్పగా చెబుతూ ఉంటారు.

ఇస్లాం మతం స్థాపన్ అయిన కొద్ది రోజులకే యావత్ అరబ్ నుంచి ఇరాన్ వరకు మొత్తం ముస్లిం దేశంగా మార్చారు, తర్వాత వారి కన్ను ..మన బభారత్ పై పడింది అక్కడే హాజాజ్ తన అల్లుడు మహమ్మద్ భాసిం భారతదేశాన్ని ఇస్లాం దేశంగా మార్చాలని కాఫిర్ అంటే హిందువులను చంపమని చెబుతాడు.

భారీ సైన్యంతో మహమ్మద్ భాసిం సింధు రాజ్యంపై దండయాత్ర చేస్తాడు కానీ అక్కడ రాజు దాహెర్ సింగ్, తన పరాక్రమముతో భాసింను రెండుసార్లు ఓడించి, క్షమించి వెనక్కి పంపిస్తాడు.

మూడవసారి కాసిం మోసంతో సింధ్, దాహేర్ ను గెలిచి అక్కడ ఉన్న హిందూ మందిరాలను ధ్వంసం చేసి, ఆడవాళ్ళ అత్యాచారం, లేదా అరబ్బులకు అమ్మేసేవాడు.

చిన్న పిల్లలను చంపి అవులను కోసి తినేవాడు ఇస్లాం మతంకు, మారని వాళ్ళని చంపేసేవాడు లేదా మార్చేవారు.

మహమ్మద్ భాసిం సింధుపై ఆక్రమించుకున్నాక, బీమల్ కన్ను వేస్తే పంజాబ్, మాల్వాద్, గుజరాత్లో కొంత భాగం తన ఆధీనంలోకి తీసు కుంటాడు.

భాసిం తన రాజ్యం మీదికి వస్తున్నారని తెలుసుకున్న రాజ్యాలు మౌర్యా,చావల్, కచేల్, సైంధవ, ఐకమత్యంతో పోరాడకుండా సరెండర్ అయిపోతాయి.

కొంతమంది ఇస్లాం మతాన్ని స్వీకరించారు రాజ్యం మీద ఉన్న స్వార్థంతో ఇక తనకు ఎవరు అడ్డు రాలేరు అని. భారత్ మొత్తాన్ని ఇస్లాం దేశంగా మార్చాలని అనుకుంటాడు.

కానీ భారతదేశంలో వీడి లాంటి ఎంతమంది వచ్చిన దీకొని మహాయోధులు ఉన్నారని దీనికి తెలియదు.

మాతృభూమి సనాతన ధర్మ రక్షణకు కాపాడుకునేందుకు ఆ రుద్రుడే మహాశివుడు ఈ వీరున్ని భూమిపై పంపించాడు అన్నట్టుగా ఉంటుంది

ఎవరి పేరు చెప్తే ఇస్లాం రాజులకు కూడా గుండె ఆగిపోతుందో!,

ఎవరి పేరు చెప్తే యముడికి కూడా చెమట పుడుతుందో, మహాకాల్ శివ పరమభక్తుడు, మహాబలశా వీర్ బప్ప రావల్

మన ఆరాధ్య దైవం శ్రీ రాముని కొడుకు యొక్క వంశంలో పుట్టిన వాడే వీర్ బప్పా రావల్

713 ADలో రాజస్థాన్ లో జన్మించాడు తాను చిత్తోడ్ రాజ్యంలో శిశుద్యా మేవాడ్ వంశాన్ని స్థాపించాడు.

బప్పా రావల్ అసలు పేరు కాళ్-బాజ్.

ఎన్నో భీకర యుద్ధాలు జయించాక అందరూ అప్పటి నుండి బప్పా రావల్ అని పిలిచేవారు.

హైత్రిశ అనే మహాముని ఆశీర్వాదంతో అస్త్ర శస్త్ర విద్యను సాధించి అజేయుడు అయ్యాడు.

ఉదయపూర్‌లో ఏకలింగ అనే మహా శివుని ఆలయాన్ని నిర్మించాడు, ఆ మహా శివుడు తన రాజ్యానికి రాజు అని, తను ఒక సేవకుడిలా గా రాజ్యాన్ని పాలించేవాడు అని అతను భావించేవారు.

ఇటు మహమ్మద్ భాసిం సింధ్ లో చేస్తున్న అరాచకాల నుండి తప్పించుకొని కొంతమంది రాజస్థాన్ లోని చిత్తోడ్ కు చేరుకుంటారు.

అప్పుడు అక్కడి ప్రజలు పడుతున్న కష్టాల గురించి సమాచారం బప్పారావు వరకు చేరుతుంది అది విన్న బప్పరావల్

సనాతన ధర్మ రక్షణకు మాతృభూమినీ కాపాడేందుకు తన సైన్యంతో పాటు చుట్టుపక్కల ఉన్న నాగభట్, ప్రాథమ్, విక్రమాదిత్య 2 తో ఇంకొన్ని రాజ్యాల సైనికులతో కలిసి హర హర మహదేవ్ అనే నినాదం సింహం లాగా గర్జిస్తు.. సింధు రాజ్యంపైకి వెళ్తాడు.

అక్కడ భాసిం ఇది తెలిసి అక్కడ ఒక లక్ష క్రూరమైన సైన్యంతో రెడీ గా ఉంటాడు .

బప్పా రావల్ సైన్యం చాలా చిన్నది ఇంకా చాలా సైన్యానికి యుద్ధం కూడా తెలియదు, కానీ దేశంకోసం సనాతన ధర్మంకోసం వారి ప్రాణాలను కూడా త్యాగం చేయడానికి సిద్ధం అయ్యారు.

చాలా పెద్ద అతిభీకరయుద్ధం జరుగుతుంది, భాసిం 1లక్ష సైన్యాన్ని ఓడించి ఇప్పుడు ఉన్న బలుచిస్తాన్ వరకు తరిమికొడతాడు. సింధ్ లోవెళ్లి మళ్లి భగవాన్ జెండాను ఎగుర వేసి,సనాతన ధర్మాన్ని స్థాపించి తన రాజ్యానికి తిరిగి వచ్చేస్తాడు.

మహమ్మద్ భాసింను అక్కడి ముస్లిం హాజాజ్ చంపేస్తాడు.

భారతదేశంలో ఇస్లాం రాజ్యాన్ని రానివ్వకుండా అడ్డుగా నిలిచివున్నా బప్పా రవల్ ను ఓడించడానికి అక్కడ హజాజ్ ఈ సారి తమిముచేత్- అల్బుత్బి- జునేద్ వేద్- అబ్జుల్ రెహమాన్ వంటి రాజ్యాంతో నలువైపుల నుండి దాడి చేద్దామని సిద్ధం అవుతారు.

కానీ ఇది తెలిసి ఇస్లాం అరబ్ రాజులను మన దేశానికి రాకముందే అజ్మీర్, జేసాల్మీర్ ఇంకా ఎన్నో రాజ్యాలను కలుపుకుని అరబ్ కు వెళ్తాడు.

శత్రువు తన రాజ్యంలో వెళ్లి కొట్టడమే అప్పారావు యుద్ధనీతి, చాలా విశాలమైన సైన్యంతో అక్కడి హజాజ్ ను యుద్ధంలో ఓడించి, భాన్దార్, గురాసన్, జురాన్, ఇసాప్పన్, ఇరాన్, అరబ్ అన్ని తన రాజ్యంలోకి కలుపుకుంటాడు.

అక్కడి నుండి పసస్తూ గజని రాజ్యం (అఫ్గనిస్తాన్) రాజు సలీం కూడా ఓడించి తన సైనిక స్థావరాన్ని నిర్మించుకుంటాడు. అందులో నుంచి ఒక్కటే ఇప్పుడు ఉన్న రావల్ పిండి ఈ ప్లేస్ పాకిస్థాన్లో ఇప్పుడు కూడా అదే పేరుతో ఉంది.

వీర్ బప్పా రావల్ కు భయపడి అక్కడి ముస్లింలు తన కూతుళ్ళను వీర్ బప్పా రావల్ ఇచ్చి పెళ్లి చేసేవారు.

వీర బప్పా రా వాళ్లకి 100 మంది భార్యలు అయితే అందులో 36 మంది ముస్లిం వాళ్ళే, 35 సంవత్సరాలు రాజ్యాన్ని నడిపించే ఆ తర్వాత సన్యాసాన్ని తీసుకొని ఏకలింగ శివుని భక్తి లో సేవకు అంకితమయ్యాడు.

97 ఏళ్ల వయసులో ఆ మహాశివునిలో లీనం అయ్యాడు.బప్పా రావల్

దేశంలో బంగారం నిక్కాలు(నాణేలు) నడిపించాడు, అందులో గోమాత సూర్యుని చిత్రాలు ఉండేవి.

బప్పా రావల్ భయంతో 400 సంవత్సరాలు, ముస్లిం రాజులు భారత్ వైపూ చూడడానికి కూడ గజగజా వణికిపోయేవారంటే, అతను ఎంతటి అరివీర భయంకర వీరుడు యోధుడు అర్థమవుతుంది.

బప్పా రావాల్ సమాధి వార్గ లో ఉంది.

బాధ కలిగించే విషయం ఏమిటంటే ఇలాంటి యోధుడు గురించి భారతీయులలో ఎవరికి కూడా తెలియదు.

కనీసం చరిత్ర పుస్తకాల్లో కూడా ఒక పేజి కూడా లేదంటే.... ఇదీ మన దౌర్భాగ్యం అనుకోవాలా...? లేకా... మన అసహాయత అనుకోవాలా?

అర్థం కావడం లేదు

ఇంతటి అరివీర భయంకరుడైనా యోధుడికి కోటి కోటి హృదయపూర్వక వందనాలు.

రోజూ Rss సంఘ్ శాఖల్లో పాడున్నే ప్రతీ స్వయంసేవకుడూ ఏకాత్మత స్తోత్రంలో ఈ వీరుణ్ణి స్మరిస్తాము.. హరీంద్రో బప్పారావల అనీ..

జేఈఈ మెయిన్స్ జనవరి 28 నుంచి 30 వరకు

దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ మెయిన్ (జేఈఈ మెయిన్ 2023) తొలి విడత పరీక్ష అడ్మిట్ కార్డులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) విడుదల చేసింది. జనవరి 28, 29, 30 తేదీల్లో పరీక్ష జరిగే వారి అడ్మిట్ కార్డులు ఇప్పుడు అందుబాటులోకి ఉంచింది. jeemain.nta.nic.in వెబ్‌సైటు నుంచి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

jeemain.nta.nic.in వెబ్‌సైట్‌కు వెళ్లాలి.

హోంపేజీలో జేఈఈ మెయిన్ అడ్మిట్ కార్డు 2023 సెషన్-1కు సంబంధించి లింక్‌పై క్లిక్ చేయాలి.

మీ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో లాగిన్ అవ్వాలి.

జేఈఈ మెయిన్ అడ్మిట్ కార్డు స్క్రీన్‌పై కనిపిస్తుంది.

ఆ తర్వాత దాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆ కాపీని ప్రింటవుట్ తీసుకుని పెట్టుకోవాలి.

కార్డుపై మీరు పరీక్ష రాసే నగరం, ఇతర వివరాలన్నీ ఉన్నాయో లేదో సరిచూసుకోండి.

ఏదైనా సమస్య ఉంటే jeemain@nta.nic.in. ద్వారా ఎన్‌టీఏకి ఇ-మెయిల్ చేయొచ్చు.

దేశంలోని ట్రిపుల్ ఐటీలు, ఎన్ఐటీ, ఇతర విద్యా సంస్థల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో (BE/Btech/BArch,etc) ప్రవేశాల కోసం ఏటా జేఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహిస్తుంటారు. మెయిన్‌లో అర్హత సాధించిన వారికి అడ్వాన్స్‌లో పరీక్ష నిర్వహిస్తారు. అందులో వచ్చే ర్యాంక్ ఆధారంగా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

భీమిలి జోన్ లో త్రాగునీటి సరఫరాకు అంతరాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాల సంస్థ భీమిలి జోన్ లో పైపు లైనులు మరమ్మత్తు కారణంగా ఈ నెల 28, 29 తేదీలలో త్రాగునీటికి అంతరాయం కలుగునని త్రాగు నీటి విభాగపు కార్యనిర్వాహక ఇంజనీరు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. తగరపువలస, భీమిలి నందు 450 కె.ఎల్. 800 కె.ఎల్. రిజర్వాయర్లను పంపింగు చేయు జిఆర్సి పైపు లైను పలు చోట్ల మరమత్తులు చేయుచున్నందున తేదీ 28.01.2023 నుండి 29.01.2023 (2 రోజులు) భీమునిపట్నం పరిసర ప్రాంతాలలో త్రాగునీటి కి అంతరాయం కలుగునని, ఈ రెండు రోజులు ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేయబడును. కావున ఈ అంతరాయం నకు సహకరించవలసినదిగా కోరడమైనది. ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా నిమిత్తం ఫిట్టర్ డి హరి మొబైల్ నెంబర్ 63003 89896 కు, ట్యాంకర్ ఇంచార్జ్ త్రినాద్ మొబైల్ నెంబర్ 98660 46100 ను సంప్రదించవలసినదిగా కార్యనిర్వాహక ఇంజనీర్ తెలియజేశారు.

పట్టణ ప్రాంతాల్లో గోధుమ పిండి పంపిణీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పట్టణ ప్రాంతాల్లో గోధుమ పిండి పంపిణీ చేయాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో రేషన్ కార్డుదారులకు ఫిబ్రవరి నెల నుండి గోధుమ పిండి పంపిణీ చేయాలని సూచించిందని తెలిపారు. జిల్లాలో పార్వతీపురం, సాలూరు, పాలకొండ మున్సిపాలిటీలలో కార్డుదారులకు నెలకు రెండు కిలోల గోధుమ పిండిని కిలో రూ.16 చొప్పున అందించాలని పేర్కొన్నారు. పి.డి.ఎస్.కార్డుదారులకు రేషన్ వాహనం ద్వారా కండిపప్పు, పంచదార పంపిణీ చేస్తామని కార్డుదారులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

మురుగు కాలువలకు మోక్షం ఎప్పుడు ...?.

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మున్సిపాలిటీలో మురుగు కాలువల నిర్మాణాలకు మోక్షం ఎప్పుడు కలుగుతుందని జనసేన పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జె. రామప్పలనాయుడును కలిసిన ఆ పార్టీ జిల్లా నాయకులు వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, సిరిపరపు గౌరీ శంకర్ తదితరులు మున్సిపాలిటీ ని వేధిస్తున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పాలన విషయంలో పాలకవర్గం విఫలమైందని కనీసం అధికార యంత్రాంగమైన పని చేయాలని కోరారు. మురుగు కాలువలు, శిథిలమైన రోడ్లు, డంపింగ్ యార్డ్, తాగునీరు తదితర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా సౌందర్య జంక్షన్లో ప్రమాదకరంగా ఉన్న కాలువపై పలుకులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే టౌన్ పోలీస్ స్టేషన్ వీధిలో మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలన్నారు. అలాగే కొత్త వీధి నుండి జగన్నాధపురం వెళ్లే దారిలో ఉన్న వెంకటేశ్వర కాలనీకి రాకపోకలు సాగించే రహదారిలో కాలువపై ఉన్న సిమెంట్ పలుకులు శిథిలమై రాకపోకలకు ఇబ్బంది కలుగుతోందని అక్కడ ప్రజలు తెలియజేశారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాని దుస్థితి నెలకొందన్నారు. తక్షణమే పార్వతీపురం మున్సిపాలిటీలోని ఆయావీధుల్లో మురుగు కాలువలు నిర్మాణాలు చేపట్టాలన్నారు. తాగునీరు రోజు ఇవ్వాలని, మెయిన్ రోడ్ లో మురుగు కాలువల నిర్మాణం చేపట్టాలని, మున్సిపాలిటీ ని వేధిస్తున్న చెత్త డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ కు వినతి పత్రము అందజేశారు. కమిషనర్ స్పందిస్తూ వాటిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. డి కె పట్టం గ్రామ సచివాలయ%శ%, అంగన్వాడీ సెంటర్ లను శుక్రవారం తనిఖీ చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. సిబ్బంది సమయపాలనను పాటించాలని సూచించారు. గ్రామ సచివాలయ పరిధిలోని పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణాలను అడిగితెలుసుకున్నారు. సచివాలయం గోడపై జగనన్న తోడు, అమ్మ ఒడి, జగనన్న కానుక తదితర పథకాల లబ్ధిదారుల వివరాలు సచివాలయంలో ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, ఇ క్రాప్ నమోదు, తదితర అంశాలను పరిశీలించారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి గ్రామాల్లోని పౌష్టికాహార లోపం, బరువు తక్కువ ఉన్న చిన్నారుల వివరాలను తెలుసుకుని, అటువంటి వారి వివరాలు అంగన్వాడీతో పాటు, సచివాలయంలో కూడా జాబితాను పొందుపరచాలని అన్నారు. రక్త హీనత గల గర్భిణీ స్త్రీ లకు పౌష్టికాహారం, మందులు అందించాలని తెలిపారు. రక్తహీనతపై పూర్తి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఒక్కరికి పారిదర్శకంగా సంక్షేమ పథకాలు అందించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జావేద్ తదితరులు పాల్గొన్నారు.

అక్కులమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే అదిప్ రాజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ లో వెలసిన సిరిపురపు వారి పేరంటాలు అక్కులమ్మ తల్లిని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అది రాజు, జడ్పిటిసి ఏఎస్ రాజు, రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు శుక్రవారం దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. తెల్లవారుజాము 5 గంటల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సుమారు 3వేల మంది అన్న సమారాధనలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి నాయకులు కాసు అంజిరెడ్డి , నాయుడు పాలెం సర్పంచ్ కుంచ్రపు వరలక్ష్మి సీతారామయ్య , పరవాడ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జె సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, ఉప సర్పంచ్ బందారు రామారావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వార్డు మెంబెర్లు. సిరిపురపు రాజేష్ పాతల అప్పలనాయుడు, పైల వెంకటరావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, పైల సత్తిబాబు (బొబ్బిలి), వెన్నెల సింహాద్రి, పట్రి హరి, ఆలయ కమిటీ సభ్యులు, క్రేజి బాయ్స్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనుకకు తీసుకు రావాలని ట్రాక్టర్ ర్యాలీ

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురంలో ఈరోజు అనగా జనవరి27 నా శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఆంధ్ర ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘాల సమావేశమితి పార్వతీపురం సమితి ఆధ్వర్యంలో పార్వతీపురంలో ట్రాక్టర్ ర్యాలీ జరిగిందిజరిగింది. బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేస్తూ రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటానని రైతుల పండించిన పంటలన్నింటికీ మత ధరల చట్టం చేస్తానని ఉద్యమం సందర్భంగా అమరులైన రైతు కుటుంబాలకు పరిహారం ఇస్తానని కేసులను ఎత్తివేస్తానని ఇచ్చిన హామీలను నెరవేర్చక కాలయాపన చేస్తున్నదాన్ని నిరసిస్తూ రెండో విడత మహోద్యమానికి శ్రీకారం చుడుతూ కిసాన్ సంయుక్త మార్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పార్వతీపురంలో ట్రాక్టర్ ర్యాలీ కార్యక్రమం జరిగింది.ఈ ర్యాలీ కార్యక్రమంలో వివిధ రైతు,కూలీ సంఘాల నాయకులు బుడితి అప్పలనాయుడు,పి శ్రీ నాయుడు,బంటు దాసు,బొల్క నరసింగరావు,పి సంగాం,గేదెల సత్యనారాయణ,పోల రమణి, కరణం రవీంద్ర (గ్రామ సర్పంచ్), ఇవి నాయుడు, ముత్యాలు, కొల్లే సాంబమూర్తి,గంగు నాయుడు,రెడ్డి వేణు, ద్వారపూడి అప్పలనాయుడు,సీతారాం దొర విశ్వేశ్వరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

యూత్ పార్లమెంట్ కు ప్రాంతీయ స్థాయిలో ఎంపికలు

విజయనగరం: మార్చి 23, 24వ తేదీల్లో ఢిల్లీ వేదికగా జరగనున్న యూత్ పార్లమెంట్ - 2023 వేడుకల్లో భాగంగా విజయనగరం నెహ్రూ యువ కేంద్రం వేదికగా ప్రాంతీయ స్థాయి ఎంపికలు జరిగాయి. కోస్తాంధ్ర పరిధిలోని విజయనగరం, పార్వతీపురం, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు చెందిన సుమారు 70 మంది యువత ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. జిల్లా యువజన అధికారి జి. విక్రమాధిత్య ఆధ్వర్యంలో జ్యూరీ సభ్యుల సమక్షంలో శుక్రవారం జరిగిన ఈ ప్రక్రియలో యువత ఉత్సాహంగా పాల్గొని విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, సోషల్ మీడియా అంశాలపై పర్చువల్ విధానంలో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఏడు జిల్లాల నుంచి సుమారు 70 మంది పాల్గొనగా ప్రతి జిల్లా నుంచి ఇద్దరేసి చొప్పున మొత్తం 14 మందిని జ్యూరీ సభ్యులు ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఉమ్మడి జిల్లా నలుగురు ఎంపికైనట్లు జిల్లా యువజన అధికారి జి. విక్రమాధిత్య వెల్లడించారు. విజయనగరం, పార్వతీపురం జిల్లాల నుంచి అన్నాబత్తుల ఇందు జాహ్నవి, కిల్లాన సాయి స్వరూప్, నీల అనూష, సీరా ముత్య మేఘన ఎంపికయ్యారని తెలిపారు. వీరందరికీ ఫిబ్రవరి తొలి వారం నుంచి రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు ఉంటాయని వాటిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారు జాతీయ స్థాయికి ఎంపికవుతారని విక్రమాధిత్య వివరించారు. న్యాయ నిర్ణేతలుగా జ్యూరీ ప్యానెల్ సభ్యులు డా. పి.ఎన్.బి.ఎస్.ఎస్. శర్మ, డా. బి. నళిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్. షణ్ముఖ రావు, సామాజిక కార్యకర్త సీహెచ్. ఈశ్వరరావు, ఏపీఆర్వీ డి. నారాయణరావు వ్యవహరించారు. కార్యక్రమంలో కోస్తాంధ్ర పరిధిలోని జిల్లాలకు చెందిన యువజన అధికారులు విక్రమాధిత్య, అమృతేశ్, కిషోర్, స్థానిక యువజన కార్యాలయ ఏవో పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని బండారు ప్రత్యేక పూజలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో మొదలుపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని ఈ బోనంగి. కొండపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపించి 111 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన కొనసాగుతుందని, ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకునేందుకు నేరుగా.లోకేష్ 400 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి పైల జగన్నాధరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, అట్ట సన్యాసి అప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన్న అక్కునాయుడు, పైల రామచంద్రరావు, పైల బుజ్జి, మేడిశెట్టి బాలాజీ, గొర్లి కనకరావు, కొండలరావు, మహిళా అధ్యక్షురాలు పైల పరలక్ష్మి, రాజు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్రకు ఆరిలోవ టిడిపి నేతలు పూజలు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం కార్యక్రమం 400 రోజులు 4000 కిలో మీటర్లు ఆంధ్ర రాష్ట్రమంతా పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర విజయ వంతం కావాలని 11వ వార్డు అధ్యక్షులు మగడ రాజారావు ఆధ్వర్యంలో ఆరిలోవ బాలాజీ నగర్ శ్రీ వినాయకుని ఆలయంలో పూజా కార్యక్రమం చేయించి, అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో 201 కొబ్బరి కాయలు కొట్టించారు, ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జ్ ఎమ్మి అప్పలరాజు, అబోతుల అప్పలనాయుడు, ఎం, అప్పా రావు, ఎం, కృష్ణంరాజు, 12వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, బి, సూర్యనారాయణ, సీహెచ్, ఆదినారాయణ రాజు, కాలేశ, ఫిరోజ్, మంగరాజు, చిన్నారావు, ఎన్, సాయి, శేఖరు, పచ్చిపాల శ్రీను, మహిళ నాయకురాలు జయ, సత్యవతి, లలిత, జ్యోతిర్మయి, చిన్నమ్మలు, ఎన్, గణేష్, వసంతరావు, జె, సాంబమూర్తి, కె, అప్పలనాయుడు, ఈశ్వరరావు, బి, రాజు, ఎర్రజి, రాంబాబు, రమణ, పైడిరాజు, బంగార్రాజు, అప్పారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు,

కార్ల్‌మార్క్స్ పెట్టుబడి గ్రంథం
సమకాలీన ప్రాసంగికత

వక్త : వకులాభరణం వంశీ
(ఆర్థిక శాస్త్ర ఆచార్యులు)

తేది. 28-01-2023 శనివారం ఉ॥ 10గం॥ నుండి 5గం॥ల వరకు
వేదిక : పౌరగ్రంథాలయం, ద్వారకానగర్, విశాఖపట్నం
నిర్వాహణ : కామ్రేడ్ నై. విజయకుమార్, మార్క్సిస్ట్ అధ్యయనకేంద్రం, విశాఖపట్నం

ఈ పాలు తాగితే.. బ్రెయిన్ షార్ప్ అవుతుంది..!

పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే చిన్నా, పెద్దా... అందరూ క్రమంతప్పకుండా పాలు తాగాలని ఉంటారు. పాలలో పాలలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్, ఫాస్ఫరస్ పాంథోనిక్ యాసిడ్, సెలీనియమ్, నియాసిన్ లాంటి మూలకాలు, విటమిన్-ఎ, డి, బి6 లాంటి పోషకాలుంటాయి. ఇవి మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కేవలం పాలు తాగితేనే మన శరీరానికి అనేక పోషకాలు అందుతాయి. పాలలో సొంపు వేసుకుని తాగితే.. దాని శక్తి పెరుగుతుంది. పాలు, సొంపు కాంబినేషన్ మెదడు మేలు చేస్తాయని, శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. సొంపు పాలు తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి? వీటిని ఎలా తయారు చేసుకోవచ్చు?

ఎలా తయారు చేసుకోవాలి..? ఒక చిన్న బెంచా సొంపు గింజలు తీసుకోండి. తర్వాత 1 గ్లాసు పాలలో వేసి మరిగించండి. ఆ తర్వాత దేస్టకు అనుగుణంగా తేనె, బెల్లం యాడ్ చేసుకోవచ్చు. అంతే.. టేస్టీ టేస్టీ సొంపు పాలు రెడీ.

బ్రెయిన్ షార్ప్ అవుతుంది.. సొంపులో విటమిన్-సి, క్వెర్సెటిన్ యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి బ్రెయిన్ ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. దీని కారణంగా, మెదడు చాలా కాలం పాటు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పాలు రాత్రి పడుకునే ముందు తాగితే బ్రెయిన్ షార్ప్ అవుతుంది, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఈ పాలు పిల్లలకు ఇస్తే ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు.

చెత్త తొలగుతుంది.. సొంపు గింజల్లో డీటాక్సిన్ గుణాలు ఉన్నాయి. ఇవి రక్తం నుంచి విష పదార్థాలను తొలగించడంలో సహాయపడతాయి. సొంపు పాలు తాగడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. శరీరం నుంచి వ్యర్థ పదార్థాలు తొలగడం వల్ల.. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా మారుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ పాలు తాగితే మంచిది.

ప్రశాంతంగా నిద్రపోతారు.. రాత్రిపూట సొంపు పాలు తాగితే.. ప్రశాంతంగా నిద్ర పడుతుంది. మనస్సు, శరీరం విశ్రాంతి పొందాలంటే 7-8 గంటల మంచి నిద్ర అవసరం. ఇది మీ ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం ఇస్తుంది.

స్టామినా పెరుగుతుంది.. రోజూ సొంపు పాలు తాగితే.. స్టామినా పెరుగుతుంది. సొంపు కండరాలను బలోపేతం చేస్తుంది. మోకాళ్ల నొప్పులతో బాధపడేవారు ఈ పాలు తాగితే మంచి రిజల్ట్ ఉంటాయి.

ఎముకలు స్ట్రాంగ్ అవుతాయి.. ఎముకలు, దంతాలను బలపరుస్తాయి. పాలలో ప్రొటీన్, కాల్షియం ఉంటుంది. దీనికి సొంపు కలపడం వల్ల పాసియానికి ఆరోగ్యకరంగా తయారవుతుంది. సొంపులో కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియంలు పుష్కలంగా ఉంటాయి. ఇది దంతాలు, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

చిలగడదుంపలు తింటే క్యాన్సర్ దూరమవుతుందా..

చలికాలంలో ఎక్కువగా లభించేవాటిల్లో చిలగడదుంపలు ఒకటి. వీటిని అనేక రకాలుగా తీసుకుంటారు. ఉడికించి, స్వీట్స్‌లో, కూరల్లో, ఫ్రై చేసి ఇలా రకరకాలుగా వండుతారు. వీటిని తినడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. వీటి గురించి పూర్తి వివరాలు తెలుసుకోండి. చిలగడ దుంపల్లో ఎక్కువగా విటమిన్స్ ఉంటాయి. ఏ విటమిన్ ఎక్కువగా ఉంటుంది. కేలరీలు, కొవ్వు, కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులోని విటమిన్ ఏ మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. మీ ఇమ్యూనిటీని పెంచుతుంది. క్రిములకు వ్యతిరేకంగా మీ శరీరాన్ని రక్షించడంలో సాయపడుతుంది. ఇది మీ పునరుత్పత్తి వ్యవస్థ, మీ గుండె, మూత్రపిండాలకు చాలా మంచిది.

క్యాన్సర్ దూరం.. చిలగడదుంపల్లో ఎక్కువగా కెరోటినాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి తక్కువ శక్తిని ఇస్తాయి. అదే కాకుండా ఈ కెరోటినాయిడ్స్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించాయి. చిలగడదుం పల్లో ఆంథోసైనిన్ అని పిలిచే సహజ సమ్మేళనాల్లో ఎక్కువగా మీ కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. అలానే వీటి లోని బీటా కెరోటిన్ రొమ్ము, అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గి స్తుంది. కాబట్టి వీటిని తీసుకోవడం చాలా మంచిది. ఇందులోని విటమిన్ ఎ కంటెంట్‌తో స్త్రీ సంతానోత్పత్తిని కూడా మెరుగుపరుస్తుంది.

షుగర్ దూరం.. చిలగడదుంపలని బాగా ఉడకబెడితే.. అందులోని గ్లైసెమిక్ ఇండెక్స్‌లో తక్కువగా ఉంటాయి. అంటే అవి మీ రక్తంలో చక్కెరను హై గ్లైసెమిక్ ఇండెక్స్ పుడ్స్‌లా త్వరగా పెంచవు. వీటిలోని సమ్మేళనాలు రక్తంలో చక్కెరను నియంత్రించేందుకు సాయపడతాయి.

స్కిన్ ప్రాబ్లమ్స్ దూరం.. చలికాలంలో చర్మం తేమని కోల్పోతుంది. వీటిని తినడం వల్ల స్కిన్‌కి చాలా మంచిది. వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ని దూరం చేయడంలో చిలగడదుంపలు బాగా పనిచేస్తాయి. దీంతో స్కిన్ మృదువుగా, మచ్చలు లేకుండా మెరుస్తూ ఉంటుంది. కాబట్టి అందమైన చర్మం కావాలనుకునేవారు వీటిని తినండని నిపుణులు చెబుతున్నారు.

ఇమ్యూనిటీ.. చిలగడదుంపల్లో ఎక్కువగా ఇమ్యూనిటీ పెంచే బీటా కెరోటిన్, విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇవి ఇమ్యూనిటీ మెరుగ్గా పనిచేసేలా చేసి ఇన్ఫెక్షన్లని దూరం చేస్తుంది. దీంతో జలుబు, వైరల్ ఫీవర్స్ సమస్యలు దూరమవుతాయి. అందుకే వీటిని కచ్చితంగా తినాలని సూచిస్తున్నారు.

ఒత్తిడికి చెక్.. నేటి ఫాస్ట్ యుగంలో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారు. చదువు, ఉద్యోగం, ఇలా అన్ని విషయాల్లోనూ ఒత్తిడి, ఆందోళనకు గురవుతారు. అయితే, చిలగడదుంపల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలు దూరమవుతాయి.

గుండె ఆరోగ్యం.. చిలగడదుంపల్లో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించేందుకు సాయ పడుతుంది. పొటాషియం ఎక్కువగా ఈ చిలగడదుంపలు తింటే రక్త పోటు స్థాయిలు కూడా సరిగ్గా ఉంటాయి. ఇవి ఎర్ర రక్తకణాలను తయారు చేస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంమెరుగ్గా ఉంటుంది.

వీటిని ఖాళీ కడుపుతో తింటే బరువు తగ్గుతారట..

ఏదైనా సరే మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుంది. అందుకే పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. పోషకాహారం అనగానే అదేంటి అని చాలా మంది ఏవేవో ఆలోచిస్తారు. వాటి గురించి సరిగ్గా ఆలోచించరు. ముఖ్యంగా ఉదయాన్నే తినే ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని నిపుణులు చెబుతున్నారు. మార్నింగ్ తీసుకునే ఫుడ్ మీ ఆరోగ్యానికి త్రిరామరక్ష అంటున్నారు. అందుకే ఉదయాన్నే తీసుకోవాల్సిన ఓ 6 ఫుడ్ ఐటెమ్స్ గురించి చెబుతున్నారు.

పెరుగు.. పెరుగు.. ఇది మంచి ఫుడ్. మనం రోజులో కచ్చితంగా తీసుకోవడం మంచిది. దీనిని ఉదయాన్నే తీసుకుంటే మరిన్ని లాభాలు ఉంటాయి. మంచి ప్రోబయోటిక్ ఫుడ్ అయిన పెరుగును ఉదయాన్నే తీసుకోవడం వల్ల మన డైజెస్టివ్ సిస్టమ్ బాగా పనిచేయడమే కాకుండా ఇమ్యూనిటీ పెరుగుతుంది. దీనిని అలానే తీసుకోవడం ఇష్టం లేకపోతే వీటికి కాస్తా ఫ్రూట్ టచ్ ఇచ్చారనుకోండి. టేస్ట్‌కి టేస్ట్.. హెల్త్‌కి హెల్త్. ఉదయాన్నే పెరుగు తీసుకోవడం ఫుల్ ఎనర్జీ కూడా ఉంటుందండి. మీరు వర్కౌట్ చేశాక ఈ పెరుగుని తింటే పోస్ట్ వర్కౌట్ ప్రొటీన్ కూడా మీకు అందుతుంది. అలసిన కండరాలకు బలాన్నిస్తుంది. మీరు దీనిని స్మూతీలా తీసుకోవచ్చు. ఎలా అయినా తీసుకోవచ్చు.

అరటిపండు.. ఏ సీజన్‌లో అయినా దొరికే పండు ఏదైనా ఉందంటే అందులో అరటిపండు ముందుంటుంది. అందరికీ అందుబాటు ధరలో ఉండడమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా ఇచ్చే ఈ పండుని చాలా మంది ఇష్టంగా తింటారు. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే ఈ పండు పవర్ ప్యాక్ ఫుడ్ అని చెప్పొచ్చు. దీనిని ఉదయాన్నే తినడం మంచిది. ఒకటి లేదా రెండు అరటిపండ్లు తింటే మీలో వచ్చే శక్తిని మీరే గుర్తించొచ్చు. మీ బ్లడ్ చక్కెర శాతం తక్కువగా ఉన్నప్పుడు దీనిని తిని చూడండి. ఇందులోని కార్బోహైడ్రేట్స్ మీకు ఆ సమస్యని దూరం చేస్తుంది.

ఓట్స్.. ఓట్స్.. బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. దీనిని తినడం వల్ల నెమ్మదిగా శక్తి విడుదల అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను బ్యాలెన్స్ చేయడంలో ఇది మీకు సాయపడుతుంది. ఓట్మీల్‌లోని కరిగే ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ సమయం వరకూ కడుపు నిండుగా ఉన్న అనుభూతిని ఇస్తుంది. ప్రాసెస్ చేసిన పుడ్స్ కంటే ఓట్స్ తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఓట్స్ తినడం వల్ల జీర్ణం త్వరగా అవ్వడమే కాకుండా పోషకాలు త్వరగా గ్రహించడానికి అవుతుంది. ఇందులో నట్స్ యాడ్ చేయడం వల్ల హెల్తీ ఫ్యాట్స్ యాడ్ చేసిన వారవుతారు. దాల్చిన చెక్క పొడి కలపడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతుంది. దాల్చినచెక్క కలిపి తీసుకోవడం వల్ల కడుపు ఎక్కువ సమయం నిండుగా ఉంటుంది.

గుడ్లు..

ప్రొటీన్‌కి అసలైన మూలం గుడ్లు. ఇవి ఖాళీ కడుపుతో తినడం చాలా మంచిది. గుడ్లలో ఐరన్, విటమిన్ డి, పొటాషియం, జింక్ ఇలా ఎన్నో గొప్ప పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ రోజులో మీకు కావాల్సిన శక్తిని అందిస్తాయి. గుడ్డులోని హై ప్రొటీన్ మీ ఈజీగా డైజెస్ట్ అవ్వడమే కాకుండా. ఎక్కువసేపు మీకు కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్‌ని అందిస్తుంది. బరువు తగ్గించడంలో ఇవి కీ రోల్ పోషిస్తాయి.

బాదం..

విటమిన్ ఇ పుష్కలంగా పుడ్స్‌లో బాదం ఒకటి. రోజుని కిక్ స్టార్ట్ చేసేందుకు బాదం ది బెస్ట్. ఈ నట్స్‌ని మీ సలాడ్‌లో చేర్చండి. ప్రొటీన్ షేక్‌లో చేర్చండి. కాఫీ బదులు మీరు బాదం మిల్క్ కూడా తీసుకోవచ్చు. బాదంలోని కొవ్వులు మీలో శక్తిని పెంచి ఆకలి కాకుండా చూస్తాయి. వీటిలోని ఫైబర్ కంటెంట్ ఎక్కువ సేపు మీకు కడుపు నిండిన ఫీలింగ్‌ని ఇస్తాయి. వర్కౌట్ చేశాక వీటిని తినడం వల్ల మీకు అదనపు శక్తి వస్తుంది.

గ్రీన్ లీఫ్ వెజిటేబుల్స్..

కూరగాయల్లో ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. ఇవి మీలో శక్తిని పెంచుతాయి. వీటిలోని మెగ్నీషియం వల్ల అప్పటికప్పుడు ఎనర్జీ వచ్చిన ఫీలింగ్ వస్తుంది. గ్రీన్ లీఫ్ వెజిటేబుల్స్‌లో విటమిన్ ఎ, విటమిన్ సి ఎక్కువగా ఉంటాయి. ఇవి మరింత శక్తిని పెంచే పోషకాలను అందిస్తాయి. మీరు వీటిని పచ్చిగా, ఉడికించి తినొచ్చు. ఖాళీ కడుపుతో బచ్చలికూర, కాలే, పాలకూరని తినొచ్చు.

ఇవి మరువొద్దు

అయితే, ఇక్కడ ఓ విషయం గమనించాలి. ఇవన్నీ కూడా రోజుకి కావాల్సిన శక్తిని అందిస్తాయి. కానీ, ఒక్కొక్కరి శరీర తత్వాన్ని బట్టి ఒక్కో ఫుడ్ ఐటెమ్ పడకపోవచ్చు. ఉదాహరణకి కొంతమందికి ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటిపండ్లు, గుడ్డు తింటే కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి వీటిని గమనించి మీకు ఏవి సూట్ అవుతాయో వాటిని తినడం మంచిది.

ఈ ఆహారాలకు ఎక్స్ పైరీ డేట్ ఉండదని మీకు తెలుసా?

ఏదైనా ఎక్స్‌పైరీ డేట్ చూసి కొనుగోలు చేసేవాళ్లం మనం. గడువు తేదీ కూడా ఒక రోజు తర్వాత ఉంటే, ఉత్పత్తిని ఉపయోగించకూడదనేది మన నమ్మకం. మనం తినే చాలా ఆహార పదార్థాలకు ఎక్స్ పైరీ డేట్ ఉంటాయి. కొన్ని రోజుల తర్వాత ఆ ఆహారాలు మంచిగా కనిపించినా, వాటిని తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజన్ ఏర్పడుతుంది. కానీ కొన్ని ఆహారాలకు ఎక్స్ పైరీ డేట్ ఉండవు.

కానీ గడువు తేదీ తర్వాత కూడా ఉపయోగించగల కొన్ని వస్తువులు ఉన్నాయి. వీటిలో దేనికి గడువు తేదీ సమస్య కాదు. ఆ ఆహారాలే మనం రోజూ వాడే ఆహార పదార్థాలు. అయినప్పటికీ, మనలో చాలా మంది చాలా పాత ఆహారాలను విసిరివేస్తారు. గడువు తేదీ లేని ఆహార పదార్థాలు ఇక్కడ జాబితా చేయబడ్డాయి. ఆ ఆహార పదార్థాలను చదివి తెలుసుకుని ఇంట్లో ఎక్కువ రోజులు ఉన్నా వాటిని పారేయకండి.

తేనె పాడైపోని ఆహారాలలో తేనె ఒకటి. తేనె రంగు మారి చక్కెరగా మారుతుంది. అయితే తినండి. మీ ఇంట్లో తయారుచేసిన తేనె చక్కెర అయితే, చక్కెర కరిగిపోయే వరకు తేనె బాటిల్‌ను గోరువెచ్చని నీటిలో ఉంచండి.

బియ్యం బియ్యం రోజుల తరబడి ఉన్నా, దానిపై దుమ్ము పొర ఏర్పడుతుంది. అయితే ఆ అన్నం బాగుంటుంది. మరియు తెలుపు, బాస్మతి బియ్యం ఎల్లప్పుడూ బాగానే ఉంటుంది.బ్రౌన్ రైస్‌కు గడువు తేదీ సమస్య కాదు. సరిగ్గా ప్యాక్ చేసినట్లయితే, బియ్యం చాలా కాలం పాటు ఉపయోగించవచ్చు.బ్రౌన్ రైస్‌కు గడువు తేదీ సమస్య కాదు. సరిగ్గా ప్యాక్ చేసినట్లయితే, బియ్యం చాలా కాలం పాటు ఉపయోగించవచ్చు.

తెలుపు వినిగార్ చాలా మంది వైట్ వెనిగర్ కొని నెలల తరబడి ఉంచుతారు. అకస్మాత్తుగా దాని అవసరం వచ్చినప్పుడు, వారు దానిని ఉపయోగించాలని ఆలోచిస్తారు. అయితే అలా ఆలోచించాల్సిన అవసరం లేదు. వైట్ వెనిగర్ ఎప్పుడూ చెడ్డది కాదు.

ఉప్పు తేనెలా, ఉప్పు ఎప్పుడూ చెడ్డది కాదు. కొన్నాళ్లపాటు ఎలా ఉందో అలాగే ఉంటుంది.

మొక్కజొన్న పిండి తేమ ప్రూఫ్ మరియు గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేసినట్లయితే, మొక్కజొన్న పిండి నెలల తరబడి తాజాగా ఉంటుంది.

చక్కెర షుగర్ కూడా ఎప్పుడూ చెడిపోదు. ముఖ్యంగా గాలి చొరబడని డబ్బాలో భద్రపరచుకుంటే కొన్నాళ్లపాటు ఉంటుంది.

బీన్స్ ఎండిన బీన్స్ కొనుగోలు చేసినప్పుడు వండినప్పుడు లేతగా ఉంటాయి. రోజుల తరబడి ఉంచి వండితే కాస్త గట్టిగానే ఉంటుంది. అయితే, పోషకాలు మాత్రమే ఏ మాత్రం తగ్గవు.

మీకు మధుమేహం ఉందో లేదో మీ పాదాలను చూసి తెలుసుకోవచ్చు

ప్రస్తుత కాలంలో డయాబెటిస్ అత్యంత ప్రమాదకరమైన ఆరోగ్య పరిస్థితుల్లో ఒకటి అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా మధుమేహానికి మనజీవనశైలి మరియు ఆహారపు అలవాట్లే ముఖ్య కారణం. ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించే వారికి అనేక రకాల సమస్యలు ఉన్నాయి. అయితే మన శరీరంలో డయాబెటిస్ ఉంటే, అది తెలుసుకోవాలంటే కేవలం పాదాలపై శ్రద్ధ పెట్టండి. ఎందుకంటే కాలుల్లో వచ్చే రకరకాల మార్పులను చూస్తే మనకు ఈ విషయాలు అర్థమవుతాయి.

టిపి, హార్ట్, కిడ్నీ, డయాబెటిస్ వ్యాధుల్లో మధుమేహం ఎప్పుడూ ముందుంటుంది. కాబట్టి ఆరోగ్య సంరక్షణ విషయంలో చాలా శ్రద్ధ వహించాలి అనడంలో సందేహం లేదు. మీరు మీ పాదాలను గమనించినట్లైతే మధుమేహం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. ఎలాగో చూద్దాం. పాదాల లక్షణాలను చూసి డయాబెటిస్ ఉందో లేదో తెలుసుకుందాం..

పాదాలపై దద్దుర్లు శరీరంలో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉందంటే పాదాలకు దోమలు కుట్టడాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. మీ పాదాలపై ఎక్కువ దురదగా అనిపిస్తే, అది మీ శరీరంలో మధుమేహానికి సంకేతం. ఇలాంటి లక్షణాన్ని గుర్తించిన వెంటనే చికిత్స చేయడం అవసరం. ఇది ప్రధాన లక్షణాలలో ఒకటి అనడంలో సందేహం లేదు.

విపరీతమైన నొప్పి మధుమేహ రోగుల్లోనే కాదు, మధుమేహం లేని వారు కూడా ఆరోగ్య విషయంలో ముఖ్యంగా పాదాలపై చాలా శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. ఎందుకంటే మధుమేహం ఉంటే పాదాల్లో విపరీమైన నొప్పి కలిగిస్తుంది. మీకు రెండు కాళ్ళలో నొప్పులు వస్తుంటే మీరు ప్రీడయాబెటిస్ ప్రారంభం అయిందనేది సంకేతం.

కాలు తిమ్మిర్లు కాళ్ళలో తీవ్రమైన తిమ్మిర్లు అనేక వ్యాధుల లక్షణాలలో ఒకటి. కాళ్లలో విపరీతమైన జలదరింపు ఉంటే, అది కూడా శరీరంలో మధుమేహానికి సంకేతం. తరచుగా, దీనిని నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్య పరంగా శరీరానికి మరిన్ని సమస్యలు వస్తాయి. కాబట్టి చిన్న చిన్న మార్పులను కూడా గమనించాలి.

మీ కాళ్లకు చెమటలు పట్టపోవడం? మీ పాదాలకు చెమట పట్టకపోతే, మీకు మధుమేహం ఉన్నట్లు సంకేతం. మీరు ఏదైనా పనిచేసేప్పుడు మీపాదాల్లో చెమటలు పట్టకపోతే కొంచెం గమనించాల్సిన విషయం. అలా పట్టకపోతే మీకు మధుమేహం ఉన్నట్లు సంకేతం. మరేదైనా సమస్యను సూచిస్తున్నట్లు సంకేతం.

కాలు రంగు మారడం పాదాలు ఎర్రగా కనిపించినా కాస్త జాగ్రత్తగా ఉండండి. ఇది కూడా మధుమేహానికి సంకేతం. కాళ్ళు ఎర్రగా మారాయంటే శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని అర్థం. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. లేదంటే అది మిమ్మల్ని ప్రమాదానికి గురిచేస్తుంది.

కాళ్ళలో చాలా వేడిగా అనిపించడం మీ పాదాలు చాలా వేడిగా ఉన్నాయా? వాతావరణం మారుతున్న కొద్దీ వేడిగానూ, చల్లగానూ ఉంటుంది. ఎప్పుడూ ఒకే విధంగా కాళ్ళు వేడిగా అనిపిస్తే మధుమేహం స్థాయి ఎక్కువగా ఉందని అర్థం. కాబట్టి దీనిని చిన్న విషయంగా విస్మరించవద్దు.

కాలికి గాయం మరొక సమస్య ఏమిటంటే, కాలుకు ఏదైనా గాయం అయినప్పుడు గాయం అలాగే ఉంటుంది మరియు గాయం మానదు. శరీరంలో మధుమేహం స్థాయి ఎక్కువగా ఉందనడానికి ఇది కూడా ఒక సంకేతం. ఇలా ఎన్నో రకాల సమస్యలు కనిపిస్తే వెంటనే జాగ్రత్తపడాల్సిందే. చాలా శ్రద్ధ వహించాల్సిన లక్షణాలలో ఇది ఒకటి అనడంలో సందేహం లేదు.

పాదాలపై చర్మం మందంగా ఉంటుంది మరొకటి ఏమిటంటే, కాలు మీద చర్మం మందంగా ఉంటుంది. మామూలుగా అనిపించినా జాగ్రత్త. అంటే ఆరోగ్యానికి హాని కలిగించే అనేక రకాలుగా మధుమేహం పెరిగిపోయింది.

గోళ్ళ రంగు మారడం: మీరు గోళ్ళ రంగులో మార్పును మార్పు కనిపించినప్పటికీ, శ్రద్ధ వహించండి. గోళ్లు పసుపు రంగులో ఉంటే, శరీరంలో మధుమేహం స్థాయి చాలా ఎక్కువగా ఉందని అర్థం చేసుకోవచ్చు. పైన పేర్కొన్న అన్ని పరిస్థితులను చాలా తీవ్రంగా పరిగణించాలి. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మధుమేహ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.

నిలబడి నీళ్లు తాగుతున్నారా..?

నీరు త్రాగడానికి సరైన మార్గం: మీ శరీరం సరిగ్గా పనిచేయడానికి నీరు అవసరం. అయితే నీళ్లు తాగేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోండి. లేకపోతే మీరు సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. శరీర అవసరాలలో 60 శాతం నీటితో ముడిపడి ఉంటుంది. నీరు మన శరీరానికి పోషకాలను అందిస్తుంది. జీర్ణక్రియ, ఉష్ణోగ్రత నియంత్రణ నుండి పోషక రవాణా వరకు అనేక ముఖ్యమైన విధులకు మన శరీరానికి నీరు అవసరం. దాహం, అనుభవం మీ మెదడు ఇచ్చే హెచ్చరిక సిగ్నల్. శరీరానికి నీరు అవసరం, మీరు డీహైడ్రేషన్‌తో ఉన్నారని చెప్పే మార్గం. మీ శరీరం సరిగ్గా పనిచేయడానికి నీరు అవసరం. అయితే నీళ్లు తాగేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోండి, లేకపోతే మీరు సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది.

నీళ్లు తాగేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి: ఉదయాన్నే ప్రతిరోజూ 2 గ్లాసుల నీరు తాగడంతో మీ రోజును ప్రారంభించండి. ఎందుకంటే ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల రోజంతా మీ శరీరం హైడ్రేట్ గా ఉంటుంది. అందుకే ఎప్పుడూ నీళ్ళు తాగుతూనే రోజుని ప్రారంభించాలి. తిన్న వెంటనే నీళ్లు తాగకూడదు. ఆహారంతో పాటు లేదా తిన్న వెంటనే నీళ్లు తాగరాదు. ఎందుకంటే ఆహారంతో పాటు నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. దీని వల్ల గ్యాస్, గుండెల్లో మంట మొదలైన సమస్యలు వస్తాయి. కాబట్టి ఆహారం తిన్న వెంటనే నీళ్లు తాగడం మానేయాలి. అంతే కాదు ఆహారం తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల శరీరానికి పోషకాలు అందవు. ఇది రోగనిరోధక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది.

నిలబడి నీళ్లు తాగడం మానుకోవాలి : చాలామంది నిలబడి నీళ్లు తాగుతారు. అయితే దీనిని నివారించాలి. ఎందుకంటే నిలబడి నీళ్లు తాగడం వల్ల ఎముకలు బలహీనపడతాయి. ఎల్లప్పుడూ కూర్చుని నీరు తాగాలి. దీనితో పాటు సిప్ వాటర్ తీసుకోవాలి. నిలబడి నీరు తాగితే నేరుగా అది అన్నవాహిక ద్వారా పొట్ట కిందికి చేరుతుంది.

యువగళం విజయవంతం కావాలని నూకాంబికకు పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ముందుగా అమ్మవారి పాదాల వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కొబ్బరికాయలు కొట్టి అమ్మవారి దర్శనముకు వెళ్లి 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్రకు ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఆయనకీ ఆరోగ్యాన్ని ప్రసాదించాలని పాలకులు ప్రభుత్వము పోలీసు యంత్రాంగం మంచి హృదయంతో సహకరించాలని ముఖ్యంగా జగన్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించాలని అమ్మవారిని తెలుగుదేశం పార్టీ నాయకులు మొక్కేరు. . ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి వాణిజ్య విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి సూరే సతీష్ పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ టి ఎన్ టి యు సి ఆర్లనైజింగ్ కార్యదర్శి గుర్రాల వాసు కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి కర్రి మల్లేశ్వరరావు వికలాంగులు కమిటీ కార్యదర్శి బుద్ధ విశ్వనాథ 81 వ వార్డు కార్యదర్శి సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అలాగే పట్టణ బాలకృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో స్థానిక పరమేశ్వరి పార్క్ జంక్షన్ వద్ద ఉన అంజనేయ స్వామి గుడిలో బాలకృష్ణ ఫాన్స్ గౌరవాధ్యక్షుడు పాలిమేరనాయుడు ఆధ్వర్యంలో అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోకేష్ యువకులం కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగాలని స్వామివారిని కోరుకున్నారు. కార్యక్రమంలో మల్ల గణేష్, ఆళ్ల రాము ఆళ్ళ అదినారాయణ, కొణతాల రమణ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు అనకాపల్లి గవరపాలెం గైరమ్మ సంబరం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శనివారం జరుగునున్న అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఆలయ ఉత్సవ కమిటీ ఆలయాన్ని ఉత్సవం సందర్భంగా పూలమాలలతో సర్వాంగ సుందరంగా రూపొందించింది. విద్యుత్ దీపాల దగదగలతో ఆలయ ప్రాంతమంతా కళ కళలాడుతోంది. అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు మాట్లాడుతూ ఉత్సవం సందర్భంగా 40 స్టేజ్ ప్రోగ్రాములు 20 జానపద కళారూపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాల వివరాలను తెలుపుతూ సత్యనారాయణ థియేటర్ వద్ద మనల్ని ఎవడ్రా ఆపేది డ్యాన్స్ కార్యక్రమం గౌరీ సంఘం వద్ద జింతాక చిత్తక ధమాకా డాన్స్ హంగామా, రింగ్ రోడ్డు వద్ద మ. మ. మహేశ డాన్సింగ్ త్రిల్లింగ్ ఎంటర్టైన్మెంట్, చిన్న నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద లైఫ్ అంటే మినిమం పిట్ట ఉండాలి, సంతోష్ మాత గుడి వద్ద బాస్ పార్టీ, కవరపాలెం కౌంట్ ఆఫీస్ వద్ద వాల్తేరు వీరయ్య మైటీ డ్యాన్స్ మస్తీ, పల్లపు వీధి బంగ్లా వద్ద రుద్ర నైట్స్ తగ్గేదేలే, కొణతాల శివరామయ్య ఇంటి వద్ద రారండోయ్ పండగ చూద్దాం సుంకరమెట్ట వద్ద లెట్స్ గో ఆన్ ద బుల్లెట్ సత్తెమ్మ తల్లి గుడి వద్ద నరసన్నపేట వారిచే ఏరాభిమన్య బుర్రకథ అంబేద్కర్ నగర్ వద్ద రామ కథను వినండి బుర్రకథ, గవరపాలెం మీసేవ వద్ద రేలారే రేలా మనోహర్ నాయుడు విగ్రహం వద్ద భట్టి విక్రమార్క బుర్రకథ చంద్రశేఖర్ మిల్లు వద్ద డీజే టిల్లు డ్యాన్స్ తి ల్లానా, వద్ద శ్రీకృష్ణసత్య బుర్రకథ నా తప్పు ఏమున్నదబ్బా కొండల చిన్నారావు ఇంటి వద్ద సానా కష్టం వచ్చిందే మందాకిని డూప్స్ బీసెట్టి అప్పారావు కళ్యాణ మండపం వద్ద జంబలకడి జారి మిఠాయి డాన్స్ మస్తీ అరుంధతి నగర్ సేవా సంఘం శ్రీనివాస కళఖం బుర్రకథ బల్లే బల్లే బజారా డూప్స్, ఉత్సవంలో చందనగర్ ట్యాంకిల్ డాల్స్ రోడ్డు ప్రత్యేక కార్యక్రమమని తెలిపారు ఏటికోపాటు 35 మంది కళాకారులతో గారడి 16 మంది కళాకారులతో కేరళ వాయిద్యం 16 మంది మహిళలచే దాండియా 16 మంది కళాకారులు చే కాంతారా గరగలో తీన్మార్ డప్పులు పులి వేషాలు బుట్ట బొమ్మలు కోలాట నృత్యాలు తదితర జానపద కళారూపాలు సంబరంలో చోటుచేసుకుంటాయని నిర్వాహకులు తెలిపారు. ఉత్సవం సందర్భంగా వెంకన్న కొట్టు దెబ్బ వీధి వేగువారి వీధి శతకం పొట్టు అమ్మవారి గుడి వద్ద సుజి జెరాక్స్ రామప్పుడు కిరాణా షాప్ వద్ద ఉచిత ప్రసాద్ వితరణ ఉంటుందని తెలిపారు సెంటర్ వద్ద రాత్రి మందు గుండి సీతారామయ్య కుటుంబం ఆధ్వర్యంలో బాణాసంచా విన్యాసాలు కనులు మిరమిట్లు గొలిపే విధంగా నిర్వహించబడతాయని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమానికి వచ్చి గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఆలయ నిర్వహకులు కొణతాల శ్రీనివాసరావు, కొణతాల వెంకట వరప్రసాద్ పిపీ రమణ, కొణతాల మహాలక్ష్మి నాయుడు కొణతాల మురళీకృష్ణ తదితరులు కోరారు.

నారా లోకేష్ యువ గళం విజయవంతం కావాలని కశింకోటలో పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శుక్రవారం కశింకోట మండలం నర్సింగబిల్లి గ్రామంలో షిరిడి సాయిబాబా దేవాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పర్యటన సఫలీకృతం కావాలని కశింకోట మండల నాయకులు కర్రి దుర్గి నాయుడు, బుదిరెడ్డి చిట్టిబాబు, జెర్రిపోతులు నూక నాయుడు, ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వినర్ మల్ల సురేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ మరియుజాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నాయకులు నారా లోకేష్ బాబు యువ గళం పేరుతో పాదయాత్ర ఈనెల 27 న రాష్ట్రవ్యాప్తంగా 400 రోజులు 4000 కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర పైత్రయాత్ర కావాలని కోరుకుంటుం.. ఆ యాత్ర సఫలీకృతం కావాలని నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ బాబు పేరు మీద అభిషేకం జరిపించారు. నారా చంద్రబాబు నాయుడుని 2024 లో ముఖ్యమంత్రిగా చేయాలని పూజలు . అనంతరం లోకేష్ యువగలం స్టే కార్యలు పట్టుకొని పెద్ద ఎత్తున నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుదిరెడ్డి బాబురావు, బాజు తాతాజి, కరణం గోవిందా, మల్ల నూరిబాబు, ఆకుల నానాజి, బుద్ధ జోగి నాయుడు, బీటీ కుమార్, భానుచందర్, జొన్నాడ సురేష్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బుద్ధ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కుప్పంలో తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు కలుసుకొని పూలమాలవేసి స్వీట్ అందించి యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి యువతను నమ్మించి మోసం చేశారని ప్రత్యేక హోదా తెస్తామని ఐదు లక్షలు ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వంలో ఉన్న 2 లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అలాగే డీఎస్సీ మెగా డీఎస్సీ నిర్వహిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇలా రకరకాలుగా నిరుద్యోగ యువతీ యువకులను దగా చేస్తూ నాలుగు సంవత్సరాలు గడిపేసారని అన్నారు.నిస్సహాయత ఉన్న యువతరానికి ఆశాకిరణంగా నారా లోకేష్ కనిపిస్తున్నారని వారు ఆశలకు ఆశయాలకు లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారని నాగ జగదీష్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 5.60 లక్షల ఉద్యోగాలు కల్పించమని ఉద్యోగాలు రాని యువతరానికి నిరుద్యోగ భృతిని అనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల చెల్లించారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతి రద్దు చేశారని ఉద్యోగాలు కల్పించలేదని ఈ దగా కోరు ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి యువతసిద్ధంగా ఉన్నారని, లోకేష్ పాదయాత్ర కోసం ఎదురుచూస్తున్నారని నిరుద్యోగ యువతీ యువకులకు లోకేష్ న్యాయం చేస్తారని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకులు జంపా మల్లికార్జునరావు పాల్గొన్నారు.

నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కోసం పూజలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి,యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పేరుతో 400రోజులు 4000 వేల కిలోమీటర్లు పాదయాత్ర శుక్రవారం ప్రారంభిస్తున్న సందర్భంగా13వార్డు సెక్టర్ 5 లో గల వీర బ్రహ్మం ఆలయం, శివాలయంలో శివలింగానికి కొబ్బరి కాయలతో పాలతో అభిషేకాలు చేసి అ భగవంతుడు ఆశీస్సులు, లోకేష్ మనోధర్యాన్ని బలాన్ని ఆరోగ్యాన్ని ఇవ్వాలని 13వార్డు ప్రజలందరూ కోరుకుంటూ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలతోఉదయం 10గంటలకు పెద్ద వాల్తేరు విశాఖ ఐ హాస్పటల్ దగ్గరనుండి శ్రీ పోలమంబాబ అమ్మ వారి గుడివరకు పాదయాత్ర వెళ్లి అమ్మవారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో 13వార్డు తెలుగుయువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి వార్డు క్లస్టర్ ఇంచార్జ్ సోనాపురం సుధాకర్ , తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు, బీసీ సెల్ అధ్యక్షులు వడిశెల శ్రీను , టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.కె సాలీఫ్ , యువత కార్యదర్శి విత్తనాల సురేష్,రామకృష్ణాపురం యువత నాయకులు గురజాపు సురేంద్ర , ఓబెట్టి పైడిరాజు , నెల్లి అప్పారావు , నూరిబాబు , సిరిపురపు జోగారావు, మహిళల కార్యకర్తలు పాల్గొనారు.

అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించిన కేసులు నమోదు చేసిన పోలీస్ అధికారులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ శ్రీ సి.హెచ్ శ్రీకాంత్, ఐ.పీ.ఎస్., వారిలి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది జనవరి 26న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

భీమునిపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి,8 మందిని అరెస్టు చేసి 1,22,100/- రూపాయల నగదును సీజ్ చేయడం జరిగినది.

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్టు చేసి 400/-రూపాయల నగదును సీజ్ చేయడం జరిగినది.

నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా %ం% ఆర్డర్ మరియు డ్రామ్ బీట్స్ మరియు మొబైల్స్ తో గస్తీ నిర్వహించి 271 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 95 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల గురించి అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలు మరియు షాపులను తనిఖీ చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు దాడులు నిర్వహించి ఒక కేసు నమోదు చేసి ఒకరిని అరెస్ట్ చేసి 6 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 35 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 19 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనల ఉల్లంఘించిన వారిపై 1074 కేసులు నమోదు చేశారు. ఆటో వయోలెసన్ కేసులు 142 నమోదు చేశారు. ఆర్టీసీ బస్సు వయోలెసన్ కేసులు 3 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పించి, 84 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, ఏజబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బంద్ బస్తీ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

భూ పంపిణీకి ప్రతిపాదనలు పంపాలి

విజయనగరం: పేదలు సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూములకు సంబంధించి, పట్టాల పంపిణీ కి తాశీల్దార్లు వెంటనే ప్రతిపాదనలు పంపించాలని, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు కోరారు. భూ పంపిణీకి వచ్చిన ప్రతిపాదనలపై తన ఛాంబర్‌లో మండలాల వారీగా ఆయన శుక్రవారం సమీక్షించారు. ప్రతీ తాశీల్దార్ తమ మండలానికి ఇచ్చిన లక్ష్యం మేరకు, వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని ఆదేశించారు.

లోకాయుక్త కేసులకు సంబంధించి, వివిధ శాఖల వారీగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో, కేసుల గురించి వివరించారు. లోకాయుక్త కేసులకు సంబంధించి, సమగ్ర వివరాలతో వారం రోజుల్లో నివేదికలను పంపించాలని ఆదేశించారు. ఇలాంటి విషయాల్లో జాప్యం చేస్తే, తరువాత ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కె.జి.హెచ్.లో జరుగుతున్న సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున అన్నారు. శుక్రవారం ఉదయం కె.జి.హెచ్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు . ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి గేటు పరిసర ప్రాంతాలను అత్యవసర శస్త్ర చికిత్స విభాగమును, గిరిజన సేవా మరియు గిరిజన కేంద్రాన్ని డ్యూటీలో ఉన్న డాక్టర్ విశ్రాంతి గదులను, దంతవైద్య విభాగం ను ఔషధ నిల్వల స్టోరు రూమ్ తో పాటు రోగులకు అందించే ఓపి విభాగంను సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపి విభాగం ప్రధాన ద్వారం దగ్గర జరుగుతున్న పార్కు సుందరీకరణ పనులను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా ప్రజా మరుగు దొడ్లను పరిశీలించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. మంచినీటి ప్లాట్ ను తనిఖీ చేసి ప్రక్కనే ఉన్న మురుగునీటి కాలవలపై పలకలను ఏర్పాటు చేయాలన్నారు. రోగులతో పాటు వచ్చే సహాయకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలా విశ్రాంతి గదులను తీర్చి దిద్దాలన్నారు.

చికిత్స గదులలో అవసరమైన చోట ఎ సి లను ఏర్పాటు చేసి రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విధులలో ఉన్న డాక్టర్లు అవసరమైన సమయంలో విశ్రాంతి తీసుకొనేందుకు ఆడుసీకరించిన డాక్టర్స్ రూమ్ ను పరిశీలించారు. అనంతరం దంత వైద్య విభాగాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. రోగులకు ఉచితంగా పంపిణీ చేసే ఔషధ నిల్వ ఉంచే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అదే విధంగా ఓపి రశీదుల విభాగం ను పరిశీలించి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆధునీకరించడంతో పాటు వాహనాల పార్కింగ్, రోడ్డు నూతనంగా వేయాలని అన్నారు. ఓపి వద్ద ఉన్న గోడకు సుందరంగా పెయింటింగ్ వేయించాలని ప్రవేశ ముఖ ద్వారం సుందరంగా తీర్చి దిద్దాలన్నారు.

ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్ సూపరింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఆర్.ఎం .ఓ వాసుదేవరావు, వివిధ విభాగాల డాక్టర్లు, ఎ.సి.ఎం.ఐ.డి.సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అరకులో జీవీఎల్ పర్యటన

అరకులోయ, (విశాఖ సమాచారమ్): శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఎఎస్ఆర్ జిల్లాలోని అరకు పార్లమెంటు లో అరకు వెళ్లి మండలంలో చినలబడు గ్రామం ఈరోజు విచ్చేశారు అక్కడ ఉన్న నాయకులతో చర్చించి గ్రామ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి అక్కడక్కడ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వివరించారు.ప్రధానంగా తాగునీటి సమస్య చెక్ డాం యొక్క రిపేరు లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం అక్కడ అక్కడ కలెక్టర్ తో మాట్లాడి దాన్ని వెంటనే పరిష్కరించి తనకు తెలియజేయాలని కలెక్టర్ తో మాట్లాడారు.ఈ కార్యక్రమం అరకు పార్లమెంటు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు గారు మరియు గిరిజనమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారావు గారు ,మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్రరావు గారు మండలాధ్యక్షులు రామచంద్ర,కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మరియు ఎంపీటీసీదేవదాసు గారు, తదుపరి చిన్నలబడు గ్రామంలో గాసి, నాయుడు, భగవాన్లారి ఆధ్వర్యంలో గ్రామ మొత్తం బిజెపిలో జాయిన్ అవ్వడం జరిగింది.

కేరళ విద్యార్థులకు డాక్టర్ మణి భూషణ్ విశాఖ పర్యాటకం పై అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ (సెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ మణి భూషణ్ గారి ఆధ్వర్యంలో ప్రజ్వల వాణీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ శిక్షణ కోసం వచ్చిన కేరళ లోని అమ్రిత విశ్వ విద్యాపీట్ లో మాస్టర్ ఇన్ సోషల్ వెల్ఫేర్ లో చదువుకుంటున్న 15 మంది విద్యార్థుల బృందం, విశాఖ పరిసర ప్రాంతాల్లో వారి శిక్షణలో భాగంగా గ్రామీణ గిరిజన ప్రాంత ప్రజల స్థితి గతులను అధ్యయనం చేసేందుకు వచ్చిన బృందానికి , విశాఖ పర్యాటకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ పర్యాటకం అన్ని సేవ కార్యక్రమాలకు మొదటి మెట్టు ప్రతి ఒక్కరు ప్రకృతిని ఇష్టపడతారు, సమాజం లో పర్యాటకాన్ని ప్రతిఒక్కరు ఆర్థిక భరోసా ఇచ్చే రంగం గా గుర్తించి , పర్యాటకం ద్వారా ప్రజల్లో చైతన్యం , విజ్ఞానం , ఉత్సాహం , జీవన ప్రమాణ మహిళా సాధికారత , ఉపాధి , ఆరోగ్యం , ఆర్థిక స్వావలంబన పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయి , సోషల్ సర్వీస్ చెయ్యాలనే తలంపు ఉన్నవారు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ద్వారా పర్యాటక రంగం లో సమాజ సేవ కార్యక్రమాలు ఉదాహరణకు అవగాహన సదస్సులు , ఉచిత పర్యాటక సమాచారం , రోడ్ షో , ఎక్సిబిషన్స్ , ఫొటోషొస్ , ఫిలిమ్స్ లాంటివి ప్రపంచ పర్యాటకులకు అందించే దిశగా యువత ఆలోచించాలని కేరళ విద్యార్థులకు , విశాఖ అందాలగూర్చి అవగాన కల్పించి , ప్రతిఒక్కరు పర్యాటక రంగం లో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు . ఏ టి టి ఎఫ్ గత నెల లో దివ్యాంగుల పిల్లలకు చిల్డ్రన్ టూరిజం లో భాగంగా ఏర్పాటు చేసిన జూ పార్క్ విహార యాత్ర వారి మదిలో చెరగని ముద్ర వేసిందని మళ్ళి దివ్యాంగుల పిల్లల కోసం వచ్చే నెలలో లంబసింగి టూర్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కేరళ విద్యార్థులు మాట్లాడుతూ విశాఖ ప్రజల మంచితనం , ఉదార స్వభావం , అక్కున చేర్చుకునే విధానం నచ్చాయని , విశాఖ అందాలు మమ్మల్ని కట్టిపడేశాయని , సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖ అని వారి అభిప్రాయాలను తెలిపారు . త్వరలో రాబోయే టీపీ టూరిజం మలయాళం ఛానల్ కు శుభాకాంక్షలు , స్వాగతం పలికారు .

ఈ కార్యక్రమం లో డాక్టర్ సుచిత్ర , నీరజభూషణ్, దివ్యాంగుల పిల్లలు, టీచర్స్ , ఇతరులు హాజరయ్యారు .

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లా అంధత్వ నివారణ సంస్థ, శంకర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో మరియు శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 29వ తేదీ, ఆదివారం ఉదయం 8 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల వరకు, 39 వ వార్డు వన్ టౌన్ నందు గల స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుంది . ఈ వైద్య శిబిరానికి ఏ .ఎన్ .టీచ్ హాస్పిటల్ M.D. డాక్టర్ జహీర్ అహ్మద్, పిల్లల స్పెషలిస్ట్ డాక్టర్. ముస్తఫా అహ్మద్ గారు, రౌండ్ టేబుల్ చైర్మన్ మక్సుద్ అహ్మద్ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా క్యాంపు కోఆర్డినేటర్ M. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరంలో ప్రత్యేకంగా నిరుపేదలకు డాక్టర్ సలహా మేరకు కాటరాక్ట్ శాస్త్ర చికిత్స- లెన్స్ అమర్చి ఉచితంగా అపరేషన్ చేయబడును, అనగా శుక్లము ఏర్పడిన వారికి అపరేషన్లు ఉచితంగా చేయబడును అని వారు తెలిపారు. మరియు సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు మాట్లాడుతూ చుట్టుపక్కల వారు పేదవారు 39 వ వార్డులో ప్రజలు అందరూ కూడా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా, అందరూ ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వాళ్ళని తెలిపారు.

ఉత్సవ కార్యక్రమములు

తే 28-01-2023 ది శనివారం తెల్లవారుఝామున గం॥ 12-30 ని॥లకు
సుప్రభాతసేవ, ఉషఃకాలార్చన

శ్రీ స్వామి వారి క్షీరాభిషేక సేవ

తే 28-01-2023 ది శనివారం తెల్లవారుఝామున 1-00 గంట నుండి 7-00 గంటల వరకు

: క్షీరాభిషేక సేవకు భక్తులు గోత్ర నామములతో రూ.500/-లు చెల్లించిన, పై సమయములో క్షీరాభిషేక సేవ జరుపబడును. క్షీరాభిషేక సేవ రశీదు పొందిన భక్తులకు అంతరాలయ ప్రవేశం లేదు.
ఈ అభిషేక సేవ రశీదుకు ఇద్దరు భక్తులను మాత్రమే అనుమతించెదరు.

నిజరూప సందర్శనసేవ

అత్యంత అరుదైన శ్రీ స్వామి వారి నిజరూప సందర్శనసేవ
ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు
విశేష అర్చనలు, ద్వాదశ హారతి, మహానివేదన అనంతరము మధ్యాహ్నం 4-00 గంటల నుండి
శ్రీ స్వామి వారికి విశేష పుష్పమాలాలంకార సేవ, సర్వదర్శనము
సాయంత్రం 6-00 గంటలకు
విశేషార్చన, నీరాజనము, సర్వదర్శనము

వి. హరి సూర్యప్రకాష్
కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:29 జనవరి 2023

ఉదయం 8గంటల నుండి.
వేదిక: సంస్కృత పాఠశాల
శాఖ వీధి, గూడ్స్ షెడ్ వద్ద , అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.

ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమొనీ
విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి. రామారావు &
7013128088. ఆర్‌విటి సత్యనారాయణ
విశాఖపట్నం ఆఫీస్
విశాలాక్షి: 7382962196
8054841293 కె.వి.శర్మ

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488